

www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 13-01-2023 సంపుటి : 04 సంచిక : 126 పేజీలు : 4 వెల : రూ 3-00

# విశాఖలో ప్రతిష్టాత్మక సదస్సుల ఏర్పాట్లపై సీఎం జగన్ సమీక్ష..



తాడేపల్లి: విశాఖపట్నంలో త్వరలో జరగనున్న జీ-20 వర్కింగ్ గ్రూపు సన్నాహక సమావేశం, గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్-2023 ఏర్పాట్లపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు.మార్చి 3-4 తేదీల్లో విశాఖలో జరగనున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు ఏర్పాట్లపై సీఎం సమీక్షపెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా సదస్సు.2014-2019 మధ్య రూ. 18.87 లక్షల కోట్లకు ఎంఓయూలు చేసుకుంటే వాస్తవానికి ఆ మధ్యకాలంలో ఏడాదికి పెట్టుబడులు సగటున రూ.11,994 కోట్లు వచ్చాయన్న అధికారులు. 2019-2022 మధ్య సగటున ఏడాదికి పెట్టుబడులు రూ. 15,693 కోట్లు వచ్చాయని వెల్లడి.2019 జూన్ నుంచి ఇప్పటివరకూ రూ.1,81,821 కోట్ల పెట్టుబడులురాగా, 1,40,903 మందికి ఉద్యోగాలు వచ్చాయని వెల్లడి.వాస్తవిక పెట్టుబడులు లక్ష్యంగా సదస్సు ముందుకు సాగాలన్న సీఎం.రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, రాష్ట్రంలో ఉన్న అపార అవకాశాలను సమగ్రంగా వివరించేలా కార్యక్రమం రూపొందించాలన్న సీఎం.కొత్త తరహా ఇంధనాల తయారీ సహా ప్రపంచ వ్యాప్తంగా కొత్త తరహా ఉత్పత్తుల తయారీకి ఏపీ వేదిక కావాలన్న సీఎం.దీనికి గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు ఊతం ఇవ్వాలన్న సీఎం.గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు సందర్భంగా వివిధ దేశాల్లో రోడ్‌షోలు నిర్వహిస్తామన్న అధికారులు.విదేశాలకు వెళ్తున్నప్పుడు అక్కడున్న పారిశ్రామిక వాడలను పరిశీలించాలన్న సీఎం. వాటి నిర్వహణపై అవగాహన పెంచుకోవాలన్న సీఎం.అలాగే ఆ దేశాల్లో ఎంఎస్ఎంఈలు నడుస్తున్న తీరుపై అధ్యయనం చేయాలన్న సీఎం.వాటి నిర్వహణా పద్ధతులను మన రాష్ట్రంలో అవలంభించడంపై దృష్టిపెట్టాలన్న సీఎం.విశాఖపట్నంలో జి-20 సన్నాహక సదస్సు కోసం ఏర్పాట్లు తదితర అంశాలపైనా సీఎం సమీక్షప్రపంచదేశాల నుంచి హాజరు కానున్న 250 మంది ప్రతినిధులు.ఒక్కొక్క జీ-20 సభ్యదేశం నుంచి 6గురు చొప్పున హాజరు.అంతర్జాతీయ సంస్థల నుంచి నలుగురు చొప్పున హాజరు.కేంద్ర ప్రభుత్వం నుంచి మరో 100 మంది ప్రతినిధులు హాజరు. మార్చి 28-29 మధ్య ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వర్కింగ్ గ్రూపు సమావేశం.సమావేశం కోసం విశాఖపట్నం నగరాన్ని అందంగా తీర్చిదిద్దాలని సీఎం ఆదేశం.అవసరమైన రోడ్లు, సుందరీకరణ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలన్న సీఎం.ప్రధాన జంక్షన్లు, బీచ్ రోడ్డులో సుందరీకరణ పనులు చేపట్టాలన్న సీఎం.ఒక్క ఈ సమావేశం సందర్భంగానే కాదు, అన్ని రోజుల్లోనూ ఇవి ఇలాగే ఉండేలా తగిన కార్యాచరణ చేయాలన్న సీఎం.ఆతిథ్యం, రవాణా తదితర ఏర్పాట్లల్లో ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాలన్న సీఎం.ఏర్పాట్లుకు సంబంధించి కమిటీలు ఏర్పాటు చేయాలన్న సీఎం.ఈ సమావేశానికి హాజరయ్యే ప్రతినిధులకు సౌలభ్యంగా ఉండేందుకు ఒక మొబైల్ యాప్‌ను రూపొందిస్తున్నట్టు తెలిపిన అధికారులు.ప్రతినిధులు పర్యాటక ప్రదేశాల సందర్శన సమయంలో ఎలాంటి లోపాలు లేకుండా ఏర్పాట్లు బాగా ఉండేలా చూసుకోవాలన్న సీఎం.ఆయా పర్యాటక ప్రదేశాల వద్ద ఆహ్లాదకర పరిస్థితులు ఉండేలా చర్యలు తీసుకోవాలన్న సీఎం.ప్రతినిధులకు భద్రత విషయంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్న సీఎం.పెట్టబడులకు ఏపీలో ఉన్న అవకాశాలపై ప్రతినిధులను ఆకట్టుకునేలా కార్యక్రమాలు ఉండాలన్న సీఎం.ఈ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి(గిరిజన సంక్షేమశాఖ) పీడిక రాజన్నదొర, ఉపముఖ్యమంత్రి (పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ) బూడి ముత్యాలనాయుడు, హోంశాఖ మంత్రి తానేటి వనిత, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, పురపాలక,పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, రవాణాశాఖమంత్రి పినిపే విశ్వరూప్, రహదారులు, భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రామలింగేశ్వరరావు(రాజా), బీసీ సంక్షేమం, ఐ అండ్ పీఆర్ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాల కృష్ణ, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని, సీఎస్ డాక్టర్ కే ఎస్ జవహర్‌రెడ్డి, డీజీపీ కే వీ రాజేంద్రనాథ్ రెడ్డి, పురపాలక పట్టణాభివృద్ధిశాఖ స్పెషల్ సీఎస్ వై శ్రీలక్ష్మి, పరిశ్రమలశాఖ స్పెషల్ సీఎస్ కరికాల వలవెన్, ఆర్థికశాఖ స్పెషల్ సీఎస్ ఎస్ ఎస్ రావత్, పర్యాటక, సాంస్కృతిక శాఖ స్పెషల్ సీఎస్ రజత్‌భార్గవ, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎం టీ కృష్ణబాబు, ఐ అండ్ పీఆర్ కమిషనర్ టి విజయ్‌కుమార్ రెడ్డి, ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జె శ్యామలరావు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్, పరిశ్రమలశాఖ డైరెక్టర్ సృజన, ఇతర ఉన్నతాధికారులతో పాటు విశాఖ జిల్లా అధికారులు హాజరయ్యారు.

## నియంతలా జగన్ వ్యవహారం

### జనసేన నేత నాగబాబు

శ్రీకాకుళం యువతీ యువకులు రాజకీయాలపై అవగాహన పెంచుకోవాలని జనసేన నేత నాగ బాబు అన్నారు. గురువారం అయన శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో మాట్లాడుతూ మీ నిత్య జీవితంలో ప్రతీ పనిలోనూ రాజకీయాలు చోటుచేసుకుంటాయి. దుర్మార్గులు



ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే... మీ భవిష్యత్ ను, మి పిల్లల భవిష్యత్తు ను దోచుకుతింటారు. యువత కోసం పవన్ జనసేన పెట్టారు. జనసేన కులపార్టీ కాదు. ఎస్ సి, ఎస్ టి, బిసి ల అందరి పార్టీ జనసేన . పవన్ ముఖ్యమంత్రి అవుతారు.. ఇది తధ్యమని అన్నారు. జనసేన లో ఎవరైనా సిఎం అబ్యర్ధి కావచ్చు. వైసీపీ ప్రభుత్వం యువతపై నిర్లక్ష్యముగా వ్యవహరిస్తుంది. జగన్ నియంతలా వ్యవహరిస్తున్నారు. నియంత పోకడల పతనాన్ని త్వరలో చూస్తాం. జగన్.. విద్యావంతుడు కాదు.. చరిత్రలు తెలీదు. చెప్పిన మాట వినే రకం కాదు... చెప్పే సాహసం కూడా ఎవరూ చేయరు. ఉద్యోగుల మీద నిఘా, ఉపాద్యాయులకు వేధింపులు ఎదురవుతున్నాయి. ఎవరైనా ప్రజలు హక్కులడిగితే.. కోపం . పవన్ వారాహి యాత్రను అపడానికే జి వో 1. ఎక్కడో బ్రిటీష్ చట్టం ఇప్పుడు తెచ్చారు. గత మూడేళ్ల ల్లో ప్రజలకు అండగా ఉన్నది న్యాయస్థానాలేనని అన్నారు.

## జీవో నెం.1పై తాత్కాలిక స్టే విధించిన హైకోర్టు

అమరావతి: సీపీఐ నేత రామకృష్ణ పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ నెల 23 వరకు జీవో నెం.1పై హైకోర్టు తాత్కాలిక స్టే విధించింది.దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 20కి వాయిదా వేసింది.కాగా, హైకోర్టులో విచారణలో భాగంగా ప్రభుత్వం తరఫున ఏజీ శ్రీరాం వాదనలు వినిపించారు. పిల్‌పై ప్రభుత్వానికి ఎలాంటి సమాచారం లేదన్నారు. నిబంధనల ప్రకారం ఈ కేసు రోస్టర్‌లో రావడానికి ఆస్కారం లేదు. వెకేషన్ బెంచ్ విధాన నిర్ణయాల కేసులను విచారించకూడదు. జడ్జీలను ఎంపిక చేసుకోవడంలో భాగంగా ఒక రాజకీయ పార్టీ దీన్ని ఉపయోగించుకుంటోంది అని స్పష్టం చేశారు.



## ఏపీ జీఏడీలో రిపోర్ట్ చేసిన సోమేష్‌కుమార్



విజయవాడ, జనవరి 12 కోర్టు ఆదేశాలు, కేంద్రం నిర్ణయంతో తెలంగాణ మాజీ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్ ఏపీలో జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చారు. ఉదయం గన్నవరం చేరుకున్న ఆయన... విజయవాడ వెళ్లి జీఏడీలో రిపోర్ట్ చేశారు. జాయినింగ్ అయిన తర్వాత ముఖ్యమంత్రి జగన్‌తో సమావేశమయ్యారు. జాయినింగ్ కోసం హైదరాబాద్ నుంచి విజయవాడ చేరుకున్న సోమేష్‌కుమార్ గన్నవరం విమానశ్రయంలో మీడియాతో మాట్లాడారు... కేంద్రం ఆదేశాల మేరకు తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్ వచ్చానన్నారు. జీఏడీలో రిపోర్ట్ చేయమన్నారని... ఆ ఆదేశాల మేరకు రిపోర్ట్ చేస్తున్నట్టు పేర్కొన్నారు. తాను ప్రభుత్వ అధికారినని.. ఎలాంటి పోస్టు, ఎక్కడ పోస్టింగ్ ఇచ్చినా పని చేయడానికి సిద్ధమని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ క్యాడర్ ఐఏఎస్(ఎయా) అధికారి సోమేష్ కుమార్ సొంత రాష్ట్రానికి వెళ్లాల్సిందేనని గతంలోనే కేంద్రం స్పష్టం చేసింది. సోమేష్ కుమార్ సేవలు తెలంగాణ రాష్ట్రానికి అవసరమని భావిస్తే ఆంధ్రప్రదేశ్ అనుమతితో డిప్యూటేషన్‌పై కొనసాగించుకోవాలని సూచించింది. ఈ నేపథ్యంలో కొన్నాళ్లుగా ఈ వివాదం కొనసాగుతూనే ఉంది. సీఎస్ సోమేష్ కుమార్ కంటే సమర్ధులైన అధికారులు తెలంగాణలో లేరని ప్రభుత్వం భావిస్తే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అంగీకారంతో డిప్యూటేషన్‌పై రప్పించుకోవాలని కేంద్రం సూచించింది. రాష్ట్ర విభజన సందర్భంగా తనను ఆంధ్రప్రదేశ్‌కి కేటాయించడంపై సోమేష్ కుమార్ కేంద్ర అడ్మినిస్ట్రేటివ్ ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. ఈ ట్రైబ్యునల్ ఆదేశాలను ఇప్పుడు హైకోర్టు కొట్టివేసింది. ఇక ఇప్పుడు హైకోర్టు కూడా ఆయన సొంత రాష్ట్రానికి వెళ్లాల్సిందేనని తేల్చి చెప్పింది. దీంతో ఆయన ఏపీకి రావాల్సి వచ్చింది. ఇప్పుడు సోమేష్ కుమార్ ఏం చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. ఇవాళ (గురువారం) మంచిదని ఏపీలో రిపోర్టు చేశారు. ఇంకో ఏడాది ఆయనకు పదవీకాలం ఉంది. ఈ ఏడాది పదవిలో ఉంటారా లేకుంటే సీఎంతో కలిసిన అనంతరం వీఆర్ఎస్ తీసుకుంటారా అన్నది ఒకట్రెండు రోజుల్లో తేలిపోనుంది. ఆయన మాత్రం ఫ్యామిలీతో చర్చించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని చెబుతున్నారు. ఆయన వీఆర్ఎస్ తీసుకోవాలన్నా ముందు పదవీబాధ్యతలు చేపట్టాల్సి ఉంటుంది. అందులో భాగంగానే ఉద్యోగంలో చేరిపోయారన్న టాక్ వినిపిస్తోంది. ఇప్పుడు ఆయనకు ఏపీ ప్రభుత్వం పోస్టింగ్ ఖరారు చేయనుంది. ఏపీలో ఎలాంటి పోస్టు ఇచ్చినా చేయడానికి సిద్ధమనే సోమేష్‌కుమార్ చెబుతున్నప్పటికీ... సీఎస్ స్థాయిలో పని చేసిన వ్యక్తి మిగతా పోస్టుల్లో కుదురుకోవడం చాలా ఇబ్బందే. అందుకే ఆయన నెక్స్ట్ తీసుకునే స్టెప్ ఏంటని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## లూథియానాను తప్పుడు జీఎస్టీ నాశనం చేసింది : రాహుల్ గాంధీ



పంజాబ్‌లో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర కొనసాగుతున్నది. రెండో రోజు లూథియానాలోని సమ్రాలా చౌక్ వద్ద యాత్రను ముగించారు. లోహ్రీ కారణంగా యాత్రకు బ్రేక్ పడింది. విశ్రాంతి దొరకడంతో రాహుల్ విమానంలో ఢిల్లీకి వెళ్లిపోయారు. తిరిగి శనివారం లూథియానా నుంచి జలంధర్‌కు యాత్ర బయల్దేరుతుంది. రాహుల్ వెంట పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ అమరీందర్ సింగ్ రాజా వాడింగ్, మాజీ ముఖ్యమంత్రి చరణ్‌జిత్ సింగ్ చన్నీ, ఎంపీ రవ్‌నీత్ బిట్టుతో పాటు ప్రతిపక్ష నాయకుడు ప్రతాప్ సింగ్ బజ్వా నడిచారు. కాగా, యాత్ర జరుగుతున్న లూథియానాలో 1984 అల్లర్ల బాధితులను గృహ నిర్బంధంలో ఉంచారు.ఢిల్లీ బయల్దేరడానికి ముందు రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడారు. పంజాబ్ అంటే సాయం చేసేవారి రాష్ట్రమని పొగిడారు. ఇక్కడి గురువులు అందరికీ ప్రేమించడం నేర్పారన్నారు. పరిశ్రమలపై దృష్టి సారించిన రాహుల్.. డీమోనిటైజేషన్, తప్పుడు జీఎస్టీ కారణంగా లూథియానాను తీవ్రంగా దెబ్బతీశాయని ఆరోపించారు. చిన్న తరహా పరిశ్రమల అభ్యున్నతిపై కాకుండా కేంద్రం దృష్టి కేవలం రెండు, మూడు కుటుంబాలపైనే పెట్టిందని దుయ్యబట్టారు. చిన్న తరహా పరిశ్రమల ద్వారానే ఉపాధి దొరుకుతుందని చెప్పిన రాహుల్.. చిన్న పరిశ్రమలు నిలదొక్కుకునేందుకు కేంద్రం ఏంచేసిందో వెల్లడించాలని డిమాండ్ చేశారు. చిన్న తరహా పరిశ్రమలకు సరైన ప్రోత్సహం అందితే మనం చైనాతో పోటీపడగలమన్నారు.లూథియానాను మాంచెస్టర్‌గా పిలిచామని, అయితే మాంచెస్టర్‌కు భవిష్యత్ లేదని, మన లూథియానాకే భవిష్యత్ ఉన్నదని రాహుల్ చెప్పారు.

### ఈ నెల 19న ముంబైకి ప్రధాని రాక..

## బీఎంసీ ఎన్నికల కోసమేనా?



ముంబై: ప్రధాని మోదీ జనవరి 19న ముంబైని సందర్శించనున్నారు. ఈ పర్యటనలో ప్రధాని మోదీ.. బృహన్ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ప్రజలకు అంకితం చేయనున్నారు. మరికొన్ని ప్రాజెక్టులకు శంకుస్థాపన కూడా చేస్తారు. కాగా, జనవరి 15 నుంచి 19 వరకు దావోస్‌లో జరగనున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు సీఎం ఏక్‌నాథ్ శిందే, డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ హాజరుకావాల్సి ఉంది. ప్రధాని పర్యటన నేపథ్యంలో తమ ప్రణాళికను మార్చుకోవచ్చు.ఈ పర్యటనలో సెంట్రల్ పార్క్-బేలాపూర్ స్టేషన్ల మధ్య నవీ ముంబై మెట్రో యొక్క 5.96-కిమీ విస్తరణను ప్రధాని ప్రారంభించనున్నట్లు సమాచారం. అలాగే ముంబై మెట్రో యొక్క 2ఏతోపాటు 7వ లైన్లలోని 35 కి.మీ. విస్తరణ కూడా అదే రోజున ప్రధాని మోదీ ప్రారంభిస్తారని తెలిపారు. ఈ రెండు మెట్రో లైన్లు లింక్ రోడ్, వెస్ట్రన్ ఎక్స్‌ప్రెస్ హైవే గుండా వెళతాయి. వీటివల్ల ఈ ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ తగ్గడంతోపాటు ప్రస్తుతం ఉన్న సబర్బన్ లోకల్ రైలు సరీ?వసుల్లోనూ రద్దీ తగ్గుతుందని భావిస్తున్నారు. 2022 ఏప్రిల్‌లో అప్పటి మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే మొదటి దశ 2ఏ, 7 లైన్లను ప్రారంభించారు. ఈ రెండు లైన్లు మొత్తం 30 స్టేషన్లు, 35 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్‌తో ఉన్నాయి. ఇవి రోజుకు దాదాపు 3 లక్షల మంది ప్రయాణికులను తీసుకెళ్లగలవని మహా ముంబై మెట్రో ఆపరేషన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఎంఎంఓసీఎల్) అధికారులు తెలిపారు.

రూ.1,750 కోట్ల విలువైన పనుల శంకుస్థాపన మెట్రోతోపాటు వాటర్ రీసైక్లింగ్ ప్రాజెక్టు, ముంబైలో 400 కిలోమీటర్ల సీసీ రోడ్లు, ఆప్‌లీ చికిత్సా (మన వైద్యం) వ్యథకంలో భాగంగా భాండూప్‌లో నిరి?మంచనున్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, ఓషీవరాలో ప్రసూతి గృహం, గోరేగావ్‌లోని సిద్ధార్థ్ ఆస్పత్రి పునరుద్ధరణ పనులు.. మొత్తం రూ.1,750 కోట్ల ఖర్చుతో కూడిన 500పైగా అభివృద్ధి పనులకు మోదీ శంకుస్థాపన చేస్తారు. ఇందులో వాటర్ రీసైక్లింగ్ ప్రాజెక్టు పనులకు రూ.26 వేల కోట్లు, ముంబైలో 400 కిలోమీటర్ల సీసీ రోడ్డు పనులకు రూ.6 వేల కోట్లు ఖర్చు చేయనున్నారు. అదేవిధంగా ముంబైలో లక్షా మంది హాకర్లకు ప్రధాని సొంత నిధి పథకం ద్వారా రూ.10 వేల చొప్పున రుణాలు ఇచ్చే కార్యక్రమం కూడా చేపట్టనున్నారు.

## వందే భారత్ ట్రైన్ పై రాళ్ల దాడి

విశాఖపట్నం విశాఖపట్నంలో వందేభారత్ ట్రైన్ పై రాళ్ల దాడి జరిగింది. ఘటనలో రెండు కోచ్ ల అద్దాలు ధ్వంసం అయ్యాయి. రామ్మూర్తి పంతులు పేట గేట్ దగ్గర రాళ్లతో అగంతకులు దాడి చేశారు.ట్రయిల్ రన్ లో భాగంగా చెన్నై నుంచి విశాఖకు వెర్షన్ 2 వందే భారత్ రైలు వచ్చింది. ప్రధాని మోదీ ఈనెల 19 న సికింద్రాబాద్ లో ప్రారంభించాల్సిన రైలు ఇదే కావడం గమనార్హం. కాగా.. నిర్వహణ పర్యవేక్షణ కోసం వందేభారత్ రైలును విశాఖపట్నం రైల్వే స్టేషన్కు తీసుకువచ్చారు.ఘటనపై స్పందించిన విశాఖ నగర పోలీసులు జి.ఆర్.పి.ఎఫ్ కు, ఆర్.పి.ఎఫ్ పోలీసులు విచారణ ప్రారంభించారు. నగర పోలీస్ కమిషనర్ సిహెచ్. శ్రీకాంత్ నిందితులు గుర్తించడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయటంతో గాలింపు చర్యలు చేపట్టారు. ఎంతో ప్రతిస్టాత్మకంగా ప్రారంభమైన వందే భారత్ రైలు పై ఇటువంటి సంఘటన జరగడంతో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించి, అవసరమైన చర్యలు తీసుకోనున్నట్లుగా విశాఖపట్నం సిపి చెపుతున్నారు.

# సంపాదకీయం

శుక్రవారం 13-01-2023

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల పంచాయతీ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీ నిధుల విషయంలో పరస్పరం ఎంత దుమ్మెత్తి పోసుకున్నా, ఎన్ని విమర్శలు చేసుకున్నా.. వాస్తవమేమిటంటే.. గ్రామ పంచాయతీలకు నిధులు అందడం లేదన్నది మాత్రమే. గ్రామాల అభివృద్ధికి కానీ, గ్రామాలలో సంక్షేమ పథకాలకు కానీ పైసా నిధులు కూడా లేవు.అమలు జరిగిన, జరుగుతున్న కార్యక్రమాలకు నిధులు అందక సర్పంచ్ లు అడకత్తెరలో పోక చెక్క మాదిరి నలిగిపోతున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు.. గ్రామాల అభివృద్ధి విషయంలో తెలంగాణ దేశానికే ఆదర్శమని సొంత భుజాలు చరుచుకుంటూ ప్రచారం చేసుకుంటున్నారు. దేశంలో మరే రాష్ట్రంలోనూ జరగని విధంగా తెలంగాణలో గ్రామాభ్యుదయం వికసించిందని చెప్పుకుంటున్నారు. అయితే గ్రామ పంచాయతీలకు నిధుల మంజూరు విషయంలో మాత్రం కేంద్రంపై నెపం తోసేసి చేతలు దులిపేసుకుంటోంది. అదే సమయంలో కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని నిందిస్తోంది. ఇలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర నిందారోపణలో పబ్బం గడిపేసుకుంటూ.. గ్రామాలకు నిధుల మంజూరు విషయాన్ని విస్మరిస్తున్నాయి. రాష్ట్రంలో గ్రామాలు దేశంలో మరెక్కడా లేనివిధంగా అభివృద్ధి చెందు తున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు గొప్పగా చెప్పుకుంటున్నా వాస్తవంలో మాత్రం నిధుల కొరతతో గ్రామ పంచాయతీలు నానా అవస్థలూ పడుతున్నాయి. నిధుల కొరత కారణంగా తాము నానా అవస్థలూ పడుతున్నామంటూ గత కొన్ని నెలలుగా సర్పంచులు ఫిర్యాదుల మీద ఫిర్యాదులు చేస్తూనే ఉన్నారు. తాము కూడా చివరికి వ్యవసాయ కార్మికులుగా, కాపలా దార్లుగా పని చేయాల్సి వస్తోందని, ప్రాణాలు తీసుకోవడం కూడా జరుగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు గాను కాంట్రాక్టర్లకు చెల్లించడానికి రుణాలు తీసుకోవాల్సి వస్తోందని చెబుతున్నారు. తమ దగ్గర నిధులు లేకపోయినా, అభివృద్ధి కార్యక్రమాల అమలు విషయంలో తమపై విపరీతంగా ఒత్తిడి పెరుగుతోందని వారు వాపోతున్నారు. చాలా నెలలుగా తమకు నిధులు విడుదల కావడం లేదంటూ గగ్గోలు పెడుతున్నారు.ఈ విషయంలో పార్టీలతో సంబంధం లేదు. ఏ సర్పంచ్ ఏ పార్టీకి చెందినవారైనా నిధుల కొరత మాత్రం అందరికీ సమానంగానే ఉంటోంది. అత్యధిక శాతం గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం పది లక్షల నుంచి ఇరవై లక్షల రూపాయల వరకు బాకీ పడిందని వారు చెబుతున్నారు. గ్రామ పంచాయతీలు నిధులు కేటాయించడం లేదంటూ రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు, అలాగే కేంద్రం ఇస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించిందంటూ ఆరోపణలు, నిరసనలతో బీజేపీ హోరెత్తిస్తుంటే.. కాంగ్రెస్ కూడా పంచాయతీలకు నిధుల విషయంలో కేసీఆర్ సర్కార్ నే నిందిస్తోంది. అయితే, కేంద్ర ప్రభుత్వం నుంచి తమకు సరిగా నిధులు రావడం లేదని, కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని, నిధుల్లో కోత విధించడం, నిధుల మంజూరులో ఆలస్యం చేయడం, విధులు ఆపేయడం వంటి చర్యలకు పాల్పడుతోందని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. ఈ పరస్పరారోపణల మధ్య అసలు వాస్తవం మరుగున పడిపోతోంది. వాస్తవం ఏమిటంటే కేంద్రం నేరుగా గ్రామ పంచాయతీలకు నిధులను విడుదల చేయడం రాష్ట్రాల హక్కులను హరించడమేనని కేసీఆర్ అంటున్నారు.నిజమే.. కానీ కేంద్రం విడుదల చేశాం కానీ, రాష్టం దారి మళ్లించిందంటోంది. రాష్టరమేమో కేంద్రం నుంచి నిధులే రాలేదంటోంది. ఇప్పటికైనా పరస్పర నిందారోపణలను పక్కన పెట్టి వాస్తవమేమిటన్నది వెల్లడించి పంచాయతీలకు నిధుల కొరత పరిష్కరించాల్సిన అవసరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. పంచాయతీలకు సొంతంగా పన్నుల రూపంలో వచ్చే ఆదాయం తక్కువగాఉంటుంది.అందులోనూమైనర్ పంచాయతీలకు నామమాత్రం. పంచాయతీ పరిధిలో చెరువులు, ఇతర మార్గాల ద్వారా లభించే ఆదాయం కూడా అత్యధిక పంచాయతీలకు స్వల్పంగా ఉంటుంది.కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సంఘాల తరపున విడుదల చేసే నిధులే పంచాయతీల కు ప్రధాన వనరులుగా మారాయి. అయితే కొన్నేళ్లుగా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా స్థానిక సంస్థలకు విడుదల చేసే ఆర్థిక సంఘం నిధులు దారి మళ్లిస్తున్నారనే ఆరోపణలున్నాయి. గత ప్రభుత్వ హయంలో కూడా ఇలాంటి ప్రక్రియ కొంత వరకు సాగింది. మూడేళ్లుగా ఇది మరింత ఎక్కువగా కనిపిస్తోంది. మొత్తం నిధులన్నీ రాష్ట్ర ప్రభుత్వమే దారి మళ్లిస్తుందనే ఆరోపణలు పంచాయతీ ప్రతినిధుల నుంచి వస్తు న్నాయి. ఇలాంటి సమస్య అనేక రాష్ట్రాల్లో పంచాయతీలు ఎదుర్కొం టున్నాయి. తెలంగాణాలో కూడా సర్పంచులు తమ నిధుల విషయమై రాష్ట్ర ప్రభుత్వ వైఖరి మీద ఆందోళనలు నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వాలు ఇలా నిధులు ఇతర ఖాతాలకు మళ్లించకుండా నేరుగా పంచాయతీలకు వాటిని అందించేందుకు అనుగుణంగా ప్రత్యేకంగా బ్యాంకు ఖాతాలు తెరవాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ట్రెజరీల ద్వారా నిధులు అందించే ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వాలు ఇష్టారాజ్యంగా వ్యవహరి స్తున్నాయనే విమర్శలు వస్తున్న తరుణంలో సొంతంగా పంచాయతీలకు ఖాతాలు తెరిచి వాటిలో జమచేయాలని కేంద్రం నిర్ణయించింది.

# బెజవాడ ఈస్ట్‌లో పొలిటికల్ హీట్

### దేవినేని అవినాష్ వర్సెస్ గద్దె రామ్మోహన్ రావు


విజయవాడ, జనవరి 12 బెజవాడ ఈస్ట్‌లో గడచిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున గద్దె రామ్మోహన్ రెండోసారి గెలుపొంది తూర్పు నియోజకవర్గంలో తన పట్టును నిరూపించారు. వివాదరహితుడైన గద్దె రామ్మోహన్, ఈ విడత ప్రతిపక్షంలో ఉండటం వల్ల నియోజకవర్గంలో పెద్దగా అభివృద్ధి పనులు చేయలేకపోయారు. అయితే ఎంపీగా ఉన్న కేశినేని నాని కేటాయించిన కొన్ని నిధులతో పనులు చేపడుతూనే, సొంత డబ్బులతో సామాజిక సేవ చేస్తూ ప్రజల్లో మమేకమై ముందుకు సాగుతున్నారు. వైసిపి తూర్పు నియోజకవర్గం ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్న దేవినేని అవినాష్ గత ఎన్నికల్లో టిడిపి తరఫున గుడివాడ నియోజకవర్గం నుంచి పోటీ చేసి పరాజయం పాలైన అనంతరం వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. అప్పటి నుంచి తూర్పు టికెట్ పై దృష్టి సారించిన అవినాష్ నియోజకవర్గంలో తన పట్టు పెంచుకునే దిశగా వడి వడిగా అడుగులు వేస్తున్నారు. కరోనా సమయంలోనూ ఇంటింటికి వెళ్లి చేయూతనందిస్తూ ప్రజల దృష్టిని ఆకర్షించారు. ఎమ్మెల్యేగా లేనప్పటికీ అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టారు. ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న కృష్ణా రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి చేసి, నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తూ ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. వైసీపీలో చేరిన అనంతరం వచ్చిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అవినాష్ తన సత్తా చాటారు. నియోజకవర్గంలో ఆరు డివిజన్లలో మినహా మిగిలిన అన్ని డివిజన్ల వైసీపీని గెలిపించి నియోజకవర్గంలో పట్టును పెంచుకున్నారు. రానున్న ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గం నుంచి అభ్యర్థిగా రంగంలోకి దిగేందుకు అన్ని అస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నారు. పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని ఉపయోగించుకుంటూ రాజకీయంగా ఒక్కో మెట్టు ఎక్కుతూ ఎమ్మెల్యే అయ్యేందుకు ఉవ్విళ్లూరుతున్నారు.గతంలో సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన విషయంలోనూ టిడిపి నాయకుడు పట్టాభి ఇంటిపై తన అనుచరులతో దాడి చేయించింది అవినాషే అనే ప్రచారంతో వార్తల్లోకి ఎక్కారు. అదే సమయంలో మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై జరిగిన దాడిలో దేవినేని అనుచరులే ప్రధాన పాత్ర పోషించారని ప్రచారం జరిగింది. ఇటీవల నియోజకవర్గాల వారీగా సీఎం జగన్ నిర్వహించిన సమీక్ష సమావేశంలో తూర్పు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి తీరుపై సీఎం జగన్ దేవినేని అవినాష్‌ను ప్రత్యేకంగా ప్రశంసించారు. దేవినేని అవినాష్‌కి రానున్న ఎన్నికల్లో టికెట్ కన్ఫర్మ్ చేస్తూ తన నిర్ణయాన్ని ప్రకటించారు. తూర్పులో తన బెర్త కన్ఫర్మ్ చేసుకున్న అవినాష్ నియోజకవర్గం పై మరింత పట్టు సాధించే అంశంపై దృష్టి సారించి దూకుడును పెంచారు. దేవినేని అవినాష్‌కు టికెట్ ఇస్తున్నట్టు క్లారిటీ రావడంతో స్థానిక ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ సైతం అప్రమత్తమయ్యారు. ఈ నేపథ్యంలో తాజాగా తూర్పు నియోజకవర్గంలోని 17వ డివిజన్లో వైసిపి టిడిపి శ్రేణుల మధ్య చోటుచేసుకున్న వివాదం రాష్ట్రవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించింది. నిజయోజకవర్గంలో జరుగుతున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇరువర్గాలు పరస్పరం దాడులకు తెగబడటం కలకం రేపింది. ఎన్నికల సమయంలో వైసీపీకి మద్దతుగా పని చేసిన మహిళ గడపగడప కార్యక్రమంలో తమ ప్రాంతానికి వచ్చిన అవినాష్‌ను సమస్యలపై నిలదీసింది. దీంతో అవినాష్ ఒకింత అసహనానికి గురయ్యారు. టిడిపికి వత్తాసు పలికే విధంగా ఉన్న ఆమె మాటల పట్ల స్థానిక కార్పొరేటర్ రామిరెడ్డి సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడికితో ఆ ఘటన సమసి పోయిందని అందరూ భావించారు. మరుసటి రోజు అనూహ్యంగా ఈ అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. తన దృష్టికి వస్తున్న సమస్యలను పరిష్కరిస్తున్న అవినాష్‌ని నిలదీయడం జీర్ణించుకోలేని ఆయన అనుచరులు కొందరు మహిళా కార్యకర్తలను రాణి గారి తోటకు పంపి, అవినాష్‌కు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసిన మహిళ వెనుక రాజకీయంగా ఎవరున్నారో తెలుసుకునే ప్రయత్నం చేశారు. అయితే అప్పటికే ఆగ్రహంతో ఉన్న ఆ మహిళ వైసిపి మహిళా కార్యకర్తలు మూకుమ్మడిగా ఇంటి పైకి రావడంతో వారితో వాగ్వాదానికి దిగింది. ఈ వివాదం ముదిరి ఆమె వైసీపీ మహిళా కార్యకర్త చెంప చెళ్ళుమనిపించింది. దీంతో స్థానిక మహిళలు వైసిపి కార్యకర్తల మధ్య సిగపట్ల పర్వానికి తెర తీసింది. జరిగిన ఘటన పరస్పరం కృష్ణలంక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేసుకున్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేక ఉనికి కాపాడుకునేందుకు గద్దె రామ్మోహన్ నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని దేవినేని అవినాష్ ఆరోపించారు. ఎమ్మెల్యేగా గద్దె రామ్మోహన్ గెలిచినప్పటికీ ప్రజలను పట్టించుకోకుండా షో రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయంగా తన మనుగడ ఉండదని భావించి వైకాపా కార్యకర్తలపై దాడులను ప్రోత్సహిస్తున్నారని ధ్వజమెత్తారు. పోలీసులు ఇరు వర్గాలకు చెందిన మహిళలను అదుపులోకి తీసుకుని కృష్ణలంక స్టేషన్ కు తరలించారు. ఈ ఘటనలో గాయపడ్డ మహిళలను పరామర్శించేందుకు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ కృష్ణలంక పోలీస్ స్టేషన్ కు వెళుతుండగా పోలీసులు మార్గమధ్యంలోనే అడ్డుకున్నారు. పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన గద్దె రామ్మోహన్ ,వైసిపి కి వత్తాసు పలుకుతున్నారని మండిపడ్డారు. సమస్యలపై నిలదీస్తే దాడులకు పాల్పడతారా అని ప్రశ్నించారు. టిక్కెట్లు ప్రకటిస్తేనే ఇలా రౌడీలతో దాడులు చేస్తే రేపు ఎమ్మెల్యేగా గెలిస్తే పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎత్తి చూపుతున్నారని తమ పార్టీకి చెందిన నాయకుడు పట్టాభి ఇంటిపై దాడులకు పాల్పడ్డారని సైతం విమర్శించారు. నియోజకవర్గంలో సమస్యలపై చురుగ్గా పని చేస్తున్న చెన్నుపాటి గాంధీ పై దాడికి పాల్పడి కనుచూపు పోయేలా చేశారని గుర్తు చేశారు.ఈ ఘటనపై మాజీ ఎమ్మెల్యే ఎలమంచిలి రవి సైతం స్పందించారు. క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉంటున్న ఎలమంచిలి రవి ఒక్కసారిగా వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పాము తన పిల్లలను తానే తింటున్నట్లు వైసిపి కార్యకర్తలపైనే దాడులకు పాల్పడతారా అని దేవినేని వర్గీయులను ప్రశ్నించారు. ఈ విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లనున్నట్టు రవి స్పష్టం చేశారు. ఈ అంశాన్ని రాజకీయంగా ఉపయోగించుకునేందుకు జనసేన సైతం పావులు కదుపుతోంది. ఆ పార్టీ నేత పోతిన మహేష్ కూడా జరిగిన ఘటనపై స్పందిస్తూ వైసీపీ తీరును తప్పు పట్టారు. మొత్తం మీద గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో చలరేగిన దుమారం తూర్పు నియోజకవర్గ రాజకీయాలను కుదిపివేసిందని చెప్పక తప్పదు.

# రాజమండ్రి వైసీపీ గడ్డు స్థితి

రాజమండ్రి, జనవరి 12 రాజమండ్రి వైసీపీ గడ్డు స్థితిని ఎదుర్కొంటుంది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అంతా ఒక ఎత్తు అయితే రాజమండ్రి మాత్రం ఒక ఎత్తు అయింది. నవరత్నాలు, పలు సంక్షేమాలతో పార్టీ ముందుకు దూసుకుపోతున్నా రాజమండ్రిలో మాత్రం అంతటి చరిష్మా కనిపించడంలేదు. కనీసం కో ఆర్డినేటర్లు కూడా సరిగా సేవలు అందించలేకపోతున్నారు. పేరుకే అధికార పార్టీ అయినా ప్రతిపక్షం కంటే ఘోరంగా గ్రూపు రాజకీయాలు ఉన్నాయి. కాకలు తీరిన నేతలు ఉన్నా, పరిస్థితులు మాత్రం చక్క బెట్టే నాధుడు లేడు. ఇప్పటికే ముగ్గురు కో ఆర్డినేటర్లు చేతులెత్తేశారు. ప్రస్తుతం ఎంపీ మార్గాని భరత్ కో ఆర్డినేటర్‌గా వ్యవరిస్తున్నారు. అయితే ఆయన కూడా ఎంతవరకూ ముందుకు తీసుకెళ్తాడనేది సందేహంగా మారింది. దీనికి తోడు యంపీ మార్గాని భరత్, రాజానగరం శాసన సభ్యుడు జక్కంపూడి రాజా మధ్య వర్గ పోరు ఆరంభమైంది. అయితే చాలా సార్లు వీరి మధ్య సయోధ్య కుదిర్చినా ఫలితం శూన్యం. దీంతో రాజమండి వైసీపీలో పరిస్థితి గరం గరంగా మారింది. వచ్చే ఎన్నికల్లో గెలుపపై సందేహం వ్యక్తమవుతోంది.రాజమండ్రిలో రౌతు సూర్య ప్రకాశరావు సీనియర్ నేతగా చెలామణీ అవుతున్నారు. గతంలో ఆయన రెండు పర్యాయాలు శాసన సభ్యుడిగా ఇదే నియోజక వర్గం నుంచి సేవలు అందించారు. 2019 ఎన్నికల్లో వైసీపీ సీటు కూడా ఆయనకే వరించింది. అయితే ఆయన ఓటమి పాలయ్యారు. దీనికి కారణం వర్గ విభేదాలే అని కచ్చితంగా చెబుతున్నారు. నాటి ఫలితాల్లో రాష్ట్రం అంతా ఫ్యాను గాలి వీచినా రాజమండ్రిలో మాత్రం ఎదురు గాలి వీచింది. దీంతో కేడర్ డీలా పడిపోయింది. తదుపరి పరిణామాల్లో రౌతు సూర్యప్రకాశరావును రాజమండ్రి ఇంఛార్జిగా నియామకం చేశారు. కానీ అక్కడ తలెత్తిన వర్గ విభేదాలను ఆయన తట్టుకోలేకపోయారు. తాను పదవి నుంచి స్వచ్ఛంధంగా తప్పుకున్నారు. ఆ తర్వాత మాజీ శాసన సభ్యుడు ఆకుల సత్యనారాయణకు కో ఆర్డినేటర్ పదవి అప్ప చెప్పారు. అతను కూడా కొంత కాలం తర్వాత తప్పుకున్నారు. ఆ తర్వాత శ్రీకాకోళపు సుబ్రహ్మణ్యంను రంగంలోకి దింపారు. కానీ ఆయన కూడా ఎంతో కాలం పని చేయలేకపోయారు. ఈ నేపథ్యంలో యువ నాయకుడైన రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్‌కు కో ఆర్డినేటర్ పదవి అప్పచెప్పారు. ప్రస్తుతం ఆయన కో ఆర్డినేటర్‌గా వ్యవ్యరిస్తున్నారు. అయితే వచ్చే ఎన్నికల్లో సిటీ సీటు తనకే కావాలని పట్టు బడుతున్నారు. అయితే అధిష్టానం ఇంకా పూర్తిగా ఎటువంటి హామీ ఇవ్వలేదు.ఎంపీ మార్గాని భరత్, రాజానగరం శాసన సభ్యులు జక్కంపూడి రాజాల

నడుమ కోల్డు వార్ సాగుతుంది. వీరికీ వైసీపీలోనే కొందరు పెద్దలు రెండుగా చీలిపోయి విభేదాలు సృష్టిస్తున్నారనే ప్రచారం జరుగుతుంది. ప్రస్తుతం వీరిద్దరూ రాజమండ్రి సిటీ వైసీపీ సీటు ఆశిస్తున్నారు. బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలంటూ మార్గాని భరత్, కాపులకు ప్రాధాన్యత ఇవ్వాలంటూ జక్కంపూడి రాజా పట్టుబడుతున్నారు. వీరి మధ్య అంతర్యుద్ధం తారా స్థాయిలో సాగుతోంది. దీంతో కేడర్ విసుగెత్తిపోతున్నారు. తమలో తమం కుమ్ములాడుకోవడం వల్లే టీడీపీ సునాయాసంగా గెలుస్తోందని అంటున్నారు. పూర్వం రాజమండ్రి కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉండేది. వైసీపీ వచ్చిన తర్వాత ఆయా కేడర్ అంతా బదిలీ అయింది. వాస్తవానికి సిటీలో వైసీపీకి కాస్తో కూస్తో పట్టు ఉందనే చెప్పాలి. అయితే కేడర్‌లో గ్రూపు రాజకీయాల వల్ల వైసీపీ పూర్తిగా బలహీన పడింది. మరో ఏడాదిన్నరలో ఎన్నికలు సమీపిస్తున్నాయి. మరి భవిష్యత్తు పరిణామాలు ఎలా ఉంటాయో వేచి చూడాల్సిందే.

# రాజమహేంద్రవరంలో 'బ్రహ్మముడి' సీరియల్ తారాగణం సంక్రాంతి సందడి



రాజమహేంద్రవరం జనవరి 12 సంక్రాంతి సంబరాలలో సందడి తెలుగింటి పండుగ సంక్రాంతి. లోగిళ్లలో ఆడపిల్లలు వేసే ముగ్గులు... వాటిపై అందంగా అలంకరించబడిన గొబ్బిళ్లు... హరిదాసుల కీర్తనలు... కుర్రకారును రంజిపజేసే కోడిపందాలు, గాలిపటాలు... ఎన్నో, ఎన్నెన్నో విశిష్టతలు. సంప్రదాయ వైభవానికి ప్రతీకలన్నట్లుగా ప్రతి ఇంటా సంబరాలు జరుగుతుంటాయి. ఆధునికత పేరిట ఆశలు అంతరిక్షంలో ఉన్నా, మనవైన మూలాలను గుర్తుచేసే సంక్రాంతి వస్తుందంటే సంబరాలు పండుగకు ముందుగానే ప్రారంభమైపోతుంటాయి. అచ్చ తెలుగు పల్లెల్లో కనిపించే ఈ పండుగ వైభవాన్ని సిటీజనులకు రుచి చూపడానికి స్టార్ మా ఇప్పుడు సంక్రాంతి ఫెస్టివల్‌ను రాజమండ్రిలో నిర్వహించింది. గురువారం ఉదయం రాజమండ్రిలోని సుబ్రమణ్య మైదాన్‌లో నిర్వహించిన ఈ వేడుకలలో త్వరలో స్టార్‌మా లో ప్రసారం కానున్న 'బ్రహ్మముడి' సీరియల్ తారాగణం సందడి చేసింది.రాజమహేంద్ర వరం వాసులతో పూర్తిగా మమేకమైన 'బ్రహ్మముడి' తారాగణం, వారితో కలిసి రంగవల్లులు వేశారు. గాలి పటాలను ఎగురవేయడమే కాదు, పండుగకు ముందుగానే సంక్రాంతి లక్ష్మి శోభను నగరానికి తీసుకువచ్చారు.బిగ్‌బాస్, కోయిలమ్మ ఫేమ్ మానస్, దీపిక రంగరాజు ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈ సీరియల్‌లో బిగ్‌బాస్ ఫేమ్ హమీదా కూడా ఓ కీలకపాత్రలో నటిస్తుంది. ఈ సీరియల్ జనవరి24వ తేదీ నుంచి ప్రతి రోజూ 7.30 గంటలకు సోమవారం నుంచి శనివారం వరకూ ప్రసారం కానుంది.సంపన్నులైన దుగ్గిరాల కుటుంబానికి ముగ్గురు వారసులు. పెద్దవాడు రాజ్యవర్ధన్. తాను చేసే పని ఏదైనా సరే ఓ స్టేటస్ ఉండటం మాత్రమే కాదు, పర్‌ఫెక్ట్‌గా చేయాలని కోరుకుంటాడు. కానీ అతనికి తాను చేసుకునే అమ్మాయి మంచి ముత్యం లాంటిది కావాలనేది కోరిక. రెండోవాడు రాహుల్. ప్లేబాయ్ . మూడోవాడు కళ్యాణ్. కవితాలోకంలో విహరిస్తుంటాడు. ఈ కుటుంబానికి తన కూతుళ్లను కోడళ్లుగా చేయాలని తలిచే ఓ మధ్యతరగతి తల్లి ప్రయత్నాలు, ఆ క్రమంలో చోటు చేసుకునే సంఘటనల సమాహారం 'బ్రహ్మముడి'. ఉత్కంఠత రేపే కథనం, భావోద్వేగాలను తట్టి లేపే సంభాషణలతో ఈ సీరియల్ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.జనవరి24వ తేదీ నుంచి ప్రతి రోజూ 7.30 గంటలకు సోమవారం నుంచి శనివారం వరకూ ప్రసారం కానుంది.

## ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోండి.. ఏపీఓ వెంకటేశ్వర్లు

పత్తికొండ జనవరి 12 రిపోర్టర్ నూర్ :జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఓ వెంకటేశ్వర్లు కోరారు. గురువారం పత్తికొండ మండలంలోని తదితర ప్రాంతాలలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ పత్తికొండ మండలంలో 17 గ్రామ పంచాయతీలు ఉన్నాయి ప్రతి గ్రామ పంచాయతీ నుండి ఉపాధి హామీ పనులను మొదలుపెట్టారు .అలాగే కూలీలు సమయ పాలన పాటించాలని, గ్రామీణ పేదలు ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.పనుల కోసం జాబ్ కార్డు కోరిన వెంటనే సంబంధిత అధికార్లు అందిస్తారని తెలిపారు. పథకం సాఫ్ట్ వేర్ మార్పులు జరిగాయని వేతనాల చెల్లింపుల్లో ఇబ్బందులు ఉండవని ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిలాన్, పాల్గొన్నారు



## బోసిపోయిన ఆదోని వ్యవసాయ మార్కెట్

కర్నూలు, జనవరి 12 వ్యాపారపరంగా రెండో ముంబైగా పేరుగాంచిన ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డు రైతుల్లేక బోసిపోయింది. ఆశించిన స్థాయిలో ధర లేక రైతులు మార్కెట్‌కు రావడంలేదు. దీంతో దళారులు మాయమాటలకు మోసపోతూ తక్కువ ధరలకు విక్రయిస్తూ నష్టపోతున్నారు. ఒక వైపు నకిలీ విత్తనాలు రైతులను నట్టేల ముంచగా మరో వైపు మద్దతు ధర లేక రైతులు పత్తిని ఇంట్లో నిల్వ చేసుకుని అప్పుల ఊబిలో కూరుకుపోయారు. జిల్లాలో దాదాపు 3 లక్షల ఎకరాల్లో పత్తిని సాగు చేశారు. ఆదోని పశ్చిమ ప్రాంతంలో పత్తి సాగు ప్రతి ఏటా ఎక్కువ సాగు చేస్తారు. పత్తికి ధర లేక ఇంట్లోనే నిలువ చేసుకున్నారు. పత్తి రైతులు ఎకరా సాగు కోసం రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు ఖర్చు చేశారు. అయితే ఈ ఏడాది పత్తి ధర బాగా పడిపోయింది. గతేడాది క్వింటాల్ ధర రూ.12 వేలకు పైగా ఉండేది. ప్రస్తుతం క్వింటాల్ ధర రూ.7,500ల నుంచి రూ.8,400లకు మించి లేదు. దీంతో ఆదోని డివిజన్ పరిధిలోని రైతులు ధర లేకపోవడంతో పత్తిని మార్కెట్‌కు తీసుకెళ్లడంలేదు. దీంతో పత్తి లేక మార్కట్ వెలవెలబోతోంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే కొద్ది మంది రైతులు కూడా కనీసం అప్పులైనా తీరుతాయని భావించి ఉన్న కొద్దిపాటి పత్తిని విక్రయించేందుకు మార్కట్‌కు వస్తున్నారు. ఈ ఏడాది ఖరీఫ్, రబీ సీజన్‌లో ప్రకృతి వైపరీత్యాలు నష్టాల పాలు చేస్తే వ్యాపారులు నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను కోలుకోలేని దెబ్బ తీశారు. వీటి ప్రభావం కారణంగా ఎకరాకు 2 నుంచి 3 క్వింటాల్ దిగుబడి కూడా రావడంలేదని రైతులు వాపోతున్నారు. ప్రతి ఏడాది రూ.3 వేల కోట్ల వరకు సాగాల్సిన వ్యాపారం ప్రస్తుతం రూ.750 కోట్ల నుంచి రూ.1200 కోట్ల వరకు సాగినట్లు అధికారులు అంచనా వేశారు. ఫలితంగా మార్కెట్‌ను నమ్ముకొని ఏర్పాటు చేసుకున్న మిల్లులు కూడా మూత పడే స్థితికి చేరుకున్నాయి. అలాగే మార్కెట్ పరిసర ప్రాంతాలు, పట్టణ శివారు ప్రాంతాల్లో దళారులు చిన్న చిన్న బంకులు ఏర్పాటు చేసుకుని మార్కెట్‌కు వచ్చే రైతులను గుర్తించి మధ్యలోనే మభ్య పెట్టి వారి నుంచి తక్కువ ధరకు పత్తిని కొనుగోలు చేస్తున్నారు. అదీ కాక తూకాల్లో మోసం చేస్తూ రైతులను మరింత కృంగుబాటుకు గురి చేస్తున్నారు. అందువల్ల ప్రభుత్వం స్పందించి మార్కెట్‌లో పత్తికి మద్దతు ధర ప్రకటించి వర్షాలు, నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.ఎకరాకు రూ.20 వేలు ఖర్చు చేస్తే దిగుబడి కనీసం క్వింటాల్ కూడా రావడంలేదు. దీంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలో అర్థం కావడంలేదు. అధికారులు స్పందించి తమను ఆదుకోవాలి. లేకుంటే మరింత అప్పుల్లో కూరుకుపోయే ప్రమాదం ఉంది.

## విశాఖకు చేరుకున్న వందే భారత్ ఎక్స్ ప్రెస్,

విశాఖ, జనవరి 12 దేశంలో అత్యంత వేగంగా ప్రయాణించే వందే భారత్ ఎక్స్ ప్రెస్ తొలిసారిగా విశాఖ రైల్వే స్టేషన్ కు వచ్చింది. బుధవారం విశాఖ రైల్వే స్టేషన్ కు వచ్చిన వందే భారత్ రైలను అధికారులు పరిశీలించారు. అత్యంత వేగంగా గమ్యస్థానాలకు ప్రయాణికులను చేర్చే వందే భారత్ ట్రైన్ కు ప్రయాణికుల తాకిడి ఉంటుందని అధికారులు తెలిపారు. వందే భారత్ లో పూర్తిగా చైర్ కార్ బోగీలుంటాయని వెల్లడించారు. కేవలం 8.40 గంటల్లో విశాఖ నుంచి సికింద్రాబాద్ చేరుకుంటుందని రైల్వే అధికారులు తెలిపారు.విశాఖ చేరుకున్న వందే భారత్ రైలును నిర్వహణ పర్యవేక్షణ కోసం న్యూ కోచింగ్ కాంప్లెక్స్‌కు తరలించారు. ఈ ట్రైన్ పూర్తిగా సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంటుంది. ఈ సీసీ కెమెరాలు లోకో పైలెట్ క్యాబిన్‌కు అనుసంధానించి ఉంటాయి. లోకో పైలెట్ కంట్రోల్లోనే కోచ్‌ల తలుపులు తెరుచుకునే, మూసివేసే విధంగా వ్యవస్థను రూపొందించారు. మెట్రో రైల్లో మాదిరిగా ప్రయాణికుల అత్యవసర సహాయం కోసం టాక్ బ్యాక్ సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ త్వరలో తెలుగు రాష్ట్రాల్లో వందే భారత్ రైలును ప్రారంభించనున్నారు. సికింద్రాబాద్-విశాఖపట్నం, విశాఖపట్నం-సికింద్రాబాద్ మధ్య వందే భారత్ రైలు నడపనున్నారు. సికింద్రాబాద్ నుంచి బయలుదేరే ఈ రైలు వరంగల్, ఖమ్మం, విజయవాడ, రాజమహేంద్రవరం మీదుగా విశాఖ చేరుకుంటుంది. చెన్నైలోని ఇంటిగ్రేటెడ్ కోచ్ ఫ్యాక్టరీలో తయారవుతున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు గరిష్ఠంగా 180 కి.మీ. వేగంతో ప్రయాణిస్తాయి. దేశవ్యాప్తంగా ఐదు రైళ్లు పట్టాలెక్కాయి. మైసూర్-బెంగళూరు-చెన్నై మధ్య నవంబర్ 10న వందే భారత్ రైలు పట్టాలెక్కింది.



# హాట్ హాట్ గా మారుతున్న వైసీపీ రాజకీయం.

విజయవాడ, జనవరి 12 వైసీపీని ప్రతిపక్షాల కన్నా ఇంటిపోరే ఎక్కువగా ఇరుకున పెడుతోంది. గడపగడపకు మన ప్రభుత్వం అని జగన్ తీసుకొచ్చిన ఈ కార్యక్రమం ఆపార్టీకే ఎక్కువ నష్టం కలిగిస్తోందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ప్రజల మనోభావాలను తెలుసుకోవాలనుకున్న జగన్‌కి సొంత పార్టీ నేతల తీరే తలనొప్పిగా మారిందన్న టాక్ వినిపిస్తోంది. సమస్యలపై ఆయా నేతలతో కలిసి చర్చించిన ఫలితం లేకుండా పోతోంది. మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మరోసారి తన మాటలతో హాట్ టాపిక్‌గా మారారు. పెద్దరికంతో రాజకీయాలు చేసే రోజులు పోయాయని ఇప్పుడు రౌడీలను వెంటేసుకొని సొంత ఇమేజ్ కోసం ప్రయత్నించే వారే రాజకీయాల్లో రాణిస్తారని వ్యాఖ్యలు చేశారు. ఇది పెద్దగా ఆసక్తి కలిగించకపోయినా ఆయన మాట్లాడిన మరికొన్ని మాటలు విపక్షాలకు అవకాశంగా మారాయి. జగన్ ప్రభుత్వం రాజకీయకక్షతో అక్రమ కేసులు బనాయిస్తోందని విపక్షాలు ఆరోపిస్తూ వచ్చాయి. ఇప్పుడు ఆ మాటలు నిజమేనన్నట్లు మైలవరం వైసీపీ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ వ్యాఖ్యలు ఉన్నాయి. ఈ మూడున్నరేళ్లల్లో ఏనాడు అనవసరంగా ఏ విపక్ష నేతపై రాజకీయకక్ష సాధింపుగా కేసులు పెట్టలేదని చెప్పుకొచ్చారు. ఇప్పుడిదే హాట్ టాపిక్‌గా మారింది. తన తండ్రి టిడిపి ఎంపీ కేశినేని నానితో భేటీ కావడంపైనా స్పందించారు వసంత కృష్ణ ప్రసాద్. 55ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న కుటుంబం కావడంతో వ్యక్తిగతంగానే ఈ భేటీ జరిగిందని చెబుతూ నాని కూతురి పెళ్లికి కొన్ని కారణాల వల్ల నాన్నగారు హాజరుకాలేకపోయిన విషయాన్ని గుర్తు చేశారు. ఇలా ప్రతిరోజూ ఏదో ఒక వ్యాఖ్యలతో ప్రభుత్వంపై ఉన్న అసంతృప్తిని వెళ్లగక్కుతూ జగన్ కి తలనొప్పిగా మారారు. అయితే వైసీపీని వీడి టిడిపిలో చేరేందుకే వసంత ఈ వ్యాఖ్యలు చేస్తున్నారన్న వార్తలపై కూడా మొన్నా మధ్య జగన్‌తో భేటీ అనంతరం క్లారిటీ ఇచ్చారు. రాజకీయాల్లో ఉన్నంతవరకు వైసీపీలోనే ఉంటానని స్పష్టం చేశారు. జగన్ తో భేటీ అనంతరం కూడా వసంతలో ఏ మార్పు రాకపోవడం చర్చనీయాంశంగా మారింది.వైసీపీ మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ వ్యవహారం చర్చనీయాశంగా మారింది. మైలవరం నియోజకవర్గంలో మంత్రి జోగి రమేష్‌తో వసంతకు ఉన్న విభేదాలు బహిర్గతంకావటంతో వివాదం తెర మీదకు వచ్చింది. ఈ వివాదంపై పార్టీ



అధిష్ఠానం ప్రత్యేకంగా శ్రద్ధ చూపింది. వసంత కృష్ణ ప్రసాద్, జోగి రమేష్‌తో విడివిడిగా ప్రభుత్వ పరిశీలకుడు సజ్జల సమావేశం అయ్యారు. ఇరువురు నాయకుల మధ్య ఉన్న విభేదాలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. అయినా ఈ వివాదం కొలిక్కిరాలేదు.మైలవరంలో జోగి రమేష్, వసంత కృష్ణ ప్రసాద్ మధ్య వివాదం కొనసాగుతుండగానే... వైసీపీ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ తండ్రి మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు మరో చిచ్చు రేపారు. దీంతో వసంత కృష్ణ ప్రసాద్ మరింత ఇరకాటంలోకి వెళ్ళారు. కమ్మ సామాజిక వర్గాన్ని ఉద్దేశించి వసంత నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలపై దుమారం రేగింది. ఆ వ్యాఖ్యలు తన తండ్రి వ్యక్తిగతమని అందులో తనకు ఎటువంటి సంబంధం లేదని వసంత క్లారిటీ ఇచ్చారు. అయినా కూడా వసంతను టార్గెట్‌గా చేసి పార్టీలో వివాదం చెలరేగింది. కమ్మ సామాజిక వర్గానికి వైసీపీ ప్రభుత్వంలో ప్రాధాన్యత లేదని తండ్రి వసంత నాగేశ్వరరావు చేసిన కామెంట్స్ ఎమ్మెల్యే వసంత మెడకు చుట్టుకుంది. ఈ వ్యవహారంలో కూడా మంత్రి జోగి రమేష్ లేనిపోని విషయాలు ప్రచారం చేశారని ఎమ్మెల్యే వర్గం ఆరోపిస్తోంది. సోషల్ మీడియా వేదికగా జోగి రమేష్ వర్గం తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేసిందని చెబుతున్నారు. వసంత కృష్ణ ప్రసాద్ నియోజకవర్గం నుంచి వెళ్ళిపోతున్నారని, ఎన్నికల నాటికి టీడీపీలో చేరతారని కూడా ప్రచారం చేసిందని టాక్. అందుకే వసంత కృష్ణ ప్రసాద్‌కు పార్టీలో ప్రాధాన్యత తగ్గించారనే ప్రచారం కూడా జరిగింది. మైలవరం నియోజకవర్గంలో ఉన్న పరిస్థితులను స్థానిక గ్రూపు రాజకీయాలను క్లియర్ చేసి, అందరిని ఒకే తాటిపైకి తీసుకువచ్చేందుకు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు వెలంపల్లి శ్రీనివాసరావు, పార్టీ రాష్ట్ర స్థాయి పరిశీలకులు, మర్రి రాజశేఖర్ వంటి నేతలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కూడా వసంత కృష్ణ ప్రసాద్ తన అసహనాన్ని వ్యక్తం చేశారు. పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత... జోగి రమేష్ తన నియోజకవర్గంలో చేతులు పెట్టి గందరగోళ పరచడమేంటని నిలదీశారు. జోగి వైఖరి వలన నియోజకవర్గంలో పార్టీలో విభేదాలు వచ్చాయన్నారు.ఎమ్మెల్యేను కాదని మరో వ్యక్తి రాజకీయాలు చేయటంపై పార్టీ పెద్దలు కూడా సరైన రీతిలో స్పందించలేనే అభిప్రాయాన్ని వసంత వ్యక్తం చేశారు.

పార్టీ నేతలు వసంత కృష్ణ ప్రసాద్‌ను సముదాయించేందుకు విషయాలను పార్టీ అగ్రనాయకత్వం వద్దకు తీసుకువెళ్ళి అవసరమైతే మరోసారి జగన్‌తో భేటీకి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. నెల్లూరు జిల్లా రెబల్ ఎమ్మెల్యే కోటం రెడ్డి కూడా అదే తీరుని కనబరుస్తున్నారు. బీజేపీ సీనియర్ నేత, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుని ఆయన నివాసంలో కలవడం జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. వెంకయ్య ఆహ్వానం మేరకు కోటం రెడ్డి వెళ్లారా లేదా అన్నదానిపై చర్చనడుస్తోంది. ఈ భేటీలో రాజకీయ అంశాలు చర్చకు రాలేదని కోటం వర్గీయులు చెబుతున్నప్పటికీ కారణం ఏదో ఉందన్న టాక్ వినిపిస్తోంది. వెంకయ్య నెల్లూరు జిల్లా వ్యక్తి కావడంతో పాటు సీనియర్ పొలిటికల్ లీడర్ గా ఉన్నారు కాబట్టి మర్యాదపూర్వకంగా ఈ భేటీ జరిగిందన్న వార్తలు వినిపిస్తున్నా రానున్న ఎన్నికల టైమ్ ని దృష్టిలో పెట్టుకొని భిన్న కథనాలు హడావుడి చేస్తున్నాయి. ఇప్పటికే వైసీపీకి చెందిన ఆనం రామనారాయణ తిరుగుబాటు ఎగరేస్తే ఇప్పుడు కోటం రెడ్డి భేటీలతో జిల్లా రాజకీయాల్లో కలవరం రేపుతున్నారు. ఆనం వ్యాఖ్యలతో మండిపడ్డ అధినేత జిల్లా ఇన్ ఛార్జ్ బాధ్యతల నుంచి తప్పించారు. ఇప్పుడు వసంత వ్యాఖ్యలతో ఆయనకెలాంటి ఊస్టింగ్ వస్తోందన్న టాక్ మొదలైంది. అలాగే కోటం రెడ్డి కూడా పార్టీ షాకిస్తుందా అన్నది ఆసక్తిని రేపుతోంది

# సిట్టింగ్ కు ఈసారి టిక్కెట్ లేనట్లే..

తిరుపతి, జనవరి 12 నిజం.. ఇక్కడ అది సెంటిమెంటో ఏంటో తెలియదు. ప్రజలు ఒకసారి గెలిపించిన వారిని మరొకసారి ఓడిస్తారని అన్ని పార్టీలూ విశ్వసిస్తాయి. తెలుగుదేశం, వైసీపీ, కాంగ్రెస్ ఇందులో ఏదీ ఇందుకు మినహాయింపు కాదు. అదే మదనపల్లె శాసనసభ నియోజకవర్గం. ఒక్క 1983, 1985 ఎన్నికల్లోనే ఇక్కడ ఎమ్మెల్యేగా రెండు సార్లు గెలిచారు. ఇక ఆ తర్వాత మరెవరికి ఛాన్స్ రాలేదు. పార్టీలు కూడా ఆ అవకాశం ఇవ్వలేదు. ఏ పార్టీ నుంచి గెలిచినా.. విచిత్రం ఏంటంటే మదనపల్లె నియోజకవర్గంలో ఏ ఎమ్మెల్యే ఏ పార్టీ నుంచి గెలిచినా తర్వాత ఎన్నికల్లో వారికి టిక్కెట్ ఇవ్వరు. అది సంప్రదాయంగా వస్తుందో? లేక అక్కడ ప్రజల నాడిని తెలుసుకున్న పార్టీల అధిష్టానం అభ్యర్థులను మారుస్తూ వస్తుంది. ఓటమి పాలయినా తర్వాత ఎన్నికల్లో టిక్కెట్ ఇక్కడ ఇవ్వకపోవడం చిత్రంగానే ఉంది. సహజంగా ఒకసారి ఓడిపోతే మరుసటి ఎన్నికల్లో సానుభూతి ఓట్లు వస్తాయని భావిస్తారు. కానీ ఇక్కడ అదేం చెల్లదు. అన్ని పార్టీలూ అభ్యర్థులను మారుస్తాయి. వరసగా పార్టీ అక్కడ గెలవాలంటే సిట్టింగ్ ఎమ్మెల్యేను మార్చాల్సిందే. ఓటమి పాలయినా...? 1994 లో ఆర్ కృష్ణ సాగర్ కు తెలుగుదేశం పార్టీ టిక్కెట్ ఇచ్చింది. ఆయన గెలిచారు. కానీ 1999లో ఆయనకు టిక్కెట్ ఇవ్వలేదు. ఆర్.శోభకు టిక్కెట్ ఇచ్చింది. ఆమె గెలిచింది. మళ్లీ 2004లో టీడీపీ దొమ్మలపాటి రమేష్ కు టిక్కెట్ ఇచ్చింది. ఆయన కూడా గెలిచారు. కాని 2009లో దొమ్మలపాటి రమేష్ కు టిక్కెట్ ఇవ్వలేదు. సాగర్ రెడ్డిని బరిలోకి దించింది. ఇక 2014లో దేశాయి తిప్పారెడ్డికి వైసీపీ టిక్కెట్ ఇచ్చింది. ఆయన వైసీపీ ఎమ్మెల్యేగా గెలిచారు. ఈసారి కూడా... కానీ 2019 ఎన్నికల్లో వైసీపీ తిప్పారెడ్డిని పక్కన పెట్టి మహ్మద్ నవాజ్ భాషాకు టిక్కెట్ ఇచ్చింది. ఆయన మొన్నటి ఎన్నికల్లో గెలిచారు. 2004లో గెలిచిన దొమ్మలపాటి రమేష్ కు టీడీపీ 2019 ఎన్నికల్లో టిక్కెట్ ఇచ్చింది. ఆయన గెలవలేదు. ఈ నియోజకవర్గం తీరును పరిశీలిస్తే నాలుగు దశాబ్దాలుగా ఒకసారి గెలిచిన వారికి టిక్కెట్ ఏ పార్టీ ఇవ్వడం లేదు. అదే సమయంలో ఒకసారి గెలిచిన ఎమ్మెల్యే మరోసారి గెలిచిన దాఖలాలు కూడా లేవు. దీన్ని బట్టి చూస్తే ఈసారి మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్ భాషాకు టిక్కెట్ వచ్చే అవకాశమే లేదన్నది పార్టీ వర్గాల టాక్.

# స్వామి వివేకానందకు నివాళులు

అమరావతి స్వామి వివేకానందుని జయంతి సందర్భంగా క్యాంప్ కార్యాలయంలో సీఎం జగన్ వివేకానందుని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంలో రాష్ట్ర యువతకు శుభాకాంక్షలు తెలూపుతూ 'యువత దేశానికి వెన్నెముక, వారు సాధించలేనిది ఏదీ లేదు' అన్న స్వామి వివేకానంద గారి మాటలను స్ఫూర్తిగా తీసుకుని లక్ష్య సాధనలో అంకిత భావంతో మనమందరం ముందడుగులు వేయాలి. జాతీయ యువజనోత్సవ సందర్భంగా యువత అందరికీ శుభాకాంక్షలు అని ట్వీట్ చేస్తూ సీఎం సందేశం ఇచ్చారు.

# బాలినేని శ్రీనివాసరెడ్డిలో ఆసంతృప్తి



ఒంగోలు, జనవరి 12 ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డిలో ఆసంతృప్తి రోజురోజుకు తీవ్రమవుతోందా? ఆ క్రమంలో ఆయన కుదురుగా ఉండలేకపోతున్నారా? అందుకే ఆయన అడుగులు మరోపార్టీ వైపునకు పడుతున్నాయా? అంటే నియోజకవర్గ ప్రజలు ఔననే అంటున్నారు. అంతే కాదు ఇటీవల జరిగిన పరిణామాలను ఉదాహరణగా చూపుతున్నారు.ఒంగోలులో బాలకృష్ణ కొత్త సినిమా వీరసింహారెడ్డి ప్రీ రిలీజ్ ఫంక్షన్ సజావుగా సాగడానికి స్థానిక ఎమ్మెల్యే బాలినేని పూర్తిగా సహాయ సహకారాలు అందించారంటూ.. అదే వేదికపై నుంచి ఆ చిత్ర దర్శకుడు గోపిచంద్ మలినేని ప్రకటించడాన్ని వారు గుర్తు చేస్తున్నారు. అలాగే ఒకానొక దశలో ఈ కార్యక్రమానికి ప్రభుత్వం అనుమతి నిరాకరించిందంటూ.. ఓ వార్త తెగ ప్రచారంలోకి వచ్చింది. దీంతో ఈ కార్యక్రమానికి అనుమతి లభిస్తోందా? లేదా? అంటూ బాలయ్య అభిమానుల్లో కొంత సందిగ్ధత నెలకొంది. అలాంటి పరిస్థితుల్లో ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ప్రభుత్వం నుంచి అనుమతి లభించడానికి కర్త.. కర్మ.. క్రియ అంతా బాలినేని వారేనని వారు పేర్కొంటున్నారు. బాలినేని అలా వ్యవహరించడం వెనుక ఉన్న మర్మమేమిటని నియోజకవర్గ ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇక జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్.. వైసీపీ పైన.. ఆ పార్టీ నాయకులపైన.. నిత్యం నిప్పులు చెరుగుతూ ఉంటారని.. అయితే జగన్ పార్టీలో పురుషులందు పుణ్య పురుషులు వేరయా లా .. జగన్ పార్టీలోని నాయకుల్లో.. బాలినేని వంటి మనస్సున్న వారు వేరుగా ఉంటారంటూ జనసేనాని పవన్ ఇప్పటికే పలు వేదికలపై నుంచి ప్రకటించారని.. అలాగే పవన్ కల్యాణ్ స్వయంగా ఫోన్ చేసి అడిగారని.. ఓ జనసేన వీర మహిళ మీద పెట్టిన కేసును సైతం బాలినేని తీయించివేశారని వారు ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు. జనసేన పార్టీ పట్ల.. బాలినేనికి ఉన్న సాఫ్ట్ కార్నర్‌పై తాడేపల్లి ప్యాలెస్‌లోని పెద్దలు ఒకింత గుర్రుగా ఉండాడానికి ఇది కూడా ఓ కారణం అయి ఉంటుందని వారు అంటున్నారు. మరోవైపు జగన్ తొలి కేబినెట్‌లో మంత్రి పదవి కాస్తా హుళక్కి అయిన తర్వాత.. ఆసంతృప్తితో ఉన్న బాలినేనిని బుజ్జగించడానికి నెల్లూరు జిల్లా ప్రాంతీయ సమన్వయకర్త పదవిని సీఎం జగన్ ఆయనకు కట్టబెట్టారు. అయితే ఆయన హాయాంలో ఆ నెల్లూరు జిల్లాలోని పార్టీ ఎమ్మెల్యేలంతా ఆసంతృప్తి గళం వినిపించారు. దీంతో జిల్లా పంచాయతీ కాస్తా.. తాడేపల్లి ప్యాలెస్‌కు చేరింది. జిల్లాలోని ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిలాంటి వారు.. చెలరేగిపోతుంటే.. పార్టీ సమన్వయకర్తగా ఏం చేస్తున్నావంటూ బాలినేనికి వైసీపీ అధినేత, సీఎం జగన్ గట్టిగానే తలంటినట్లు ఓ టాక్ అయితే నియోజకవర్గంలో హల్‌చల్ చేసిందని ప్రజలే చెబుతున్నారు.అదీకాక.. జగన్ తొలి కేబినెట్‌లో మంత్రిగా కొనసాగిన ఆయనను.. మలి కేబినెట్‌లో తొలగించి.. అదే ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన ఆదిమూలపు సురేశ్‌ను కొనసాగించడంతో బాలినేని తీవ్ర ఆసంతృప్తికి లోనయ్యారు. అంతేకాదు.. జగన్ మలి కేబినెట్‌లో 100కి వంద శాతం అంతా కొత్త వారే ఉంటారంటూ బాలినేని స్వయంగా మీడియా ముందుకు వచ్చి ప్రకటించారు. కానీ తన పాత కేబినెట్‌లోని 11 మందికి మళ్లీ జగన్.. తన మంత్రి వర్గంలో చోటు ఇవ్వడం.. బాలినేనికి ఏ మాత్రం మింగుడు పడని వ్యవహారంగా మారింది. అదీకాక జగన్‌కు బాలినేని సమీప బంధువు. అయినా.. ఎక్కడైనా బంధువే కానీ.. కేబినెట్ దగ్గర కాదన్నట్లుగా జగన్ వ్యవహారం ఉండడంతో బాలినేనిలో నాడు చేలరేగిన అసంతృప్తి... నేడు మరింత పెరిగిందని నియోజకవర్గ ప్రజలు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో రానున్న ఎన్నికల్లో కొంచెం అటు ఇటుగా అయినా.. తన రాజకీయ భవిష్యత్తుకు ఏ మాత్రం ఇబ్బంది కలగకుండా ఉండేందుకు బాలినేని చాలా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు.. ఆయన చర్యలు చూస్తే అర్థమవుతోందని ఒంగోలు నియోజకవర్గ ప్రజలు పేర్కొంటున్నారు. అలాగే తన నియోజకవర్గంలో సామాజిక వర్గాల ఓట్లు.. వారి సమీకరాణాలను పరిశీలించుకొంటూ.. వాటి ద్వారా ఓ అంచనా వేసుకొంటూ.. ప్రస్తుతం బాలినేని ప్రయాణం సాగుతోందని.. ఆ క్రమంలోనే ఆయన చర్యలు ఉన్నాయని నియోజకవర్గ ప్రజలు స్పష్టం చేస్తున్నారు.

# మూడు నెలలపాటు చేపల ప్రదర్శన

విశాఖపట్నం విశాఖ నగర ప్రజలకు ప్రతి సంవత్సరం ఓ కొత్త అను భూతిని అందిస్తున్న ఎగ్జిబిషన్ నిర్వాహకులు ఈ ఏడా ది విశాఖ బీచ్ రోడ్లో మొట్టమొదటిసారిగా అండర్ వాట ర్ టర్నల్ ఎక్స్పో ఏర్పా టు చేశారు. దాదాపు నాలుగు కోట్ల రూపాయలు ఖర్చు చేసి విదేశీ టెక్నాలజీతో సుమా రు రెండువేల రకాల చేపల ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగిందని నిర్వాహకుడు రాజారెడ్డి తెలిపారు. ఈ సంద ర్భంగా ఎగ్జిబిషన్ గ్రౌండ్లో నిర్వహించిన మీడియా సమా వేశంలో వివరాలు వెల్లడించారు. అండ ర్ వాటర్ టర్నల్ ఎక్స్పోలో విదేశాల నుండి రప్పించిన వివిధ రకాల సముద్రపు చేపలతోపాటు కొన్ని నదులు యొక్క ప్రత్యేకమైన చేపలను కూడా ప్రదర్శనకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రపంచ దేశాల మూడు నెలలపాటు ఈ ప్రదర్శన కొనసాగు తుందని తెలిపారు. బీచ్ రోడ్ లోని సబ్మెరైన్ ఎదురుగా పోలీస్ ఆఫీసర్స్ వెనుక ఏర్పాటు చేయడం జరిగిందని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చేపల ప్రదర్శనతోపాటు 100కు పైగా స్టాల్స్, 12 కు పైగా ఏమ్యూజ్ మెంట్ పార్కులు సందర్శకులకు సరికొత్త అనుభూతిని స్తాయని పేర్కొన్నారు.

# అర్ధరాత్రి నడిరోడ్డుపై తల్లి కూతురు

## స్పందించిన పోలీసులు

నెల్లూరు అర్ధరాత్రి నడి రోడ్డుపై వారి కారు పంక్చర్ అయింది. కారులో ఉన్నది కేవలం ఓ తల్లి, ఆమె కూతురు. చుట్టూ చిమ్మ చీకటి. కారు దిగి పంక్చర్ వేద్దామనుకున్నా... కారు డోరు తెరిచి, తెగించి దిగితే ఏమవుతుందో అనే భయం. దిశా యాప్ కి ఎస్.ఓ.ఎస్. కాల్ చేశారు. నిమిషాల్లో చిన మర్రిపాడు పోలీసులు అక్కడికి చేరుకున్నారు. చిత్తూరు జిల్లా మదనపల్లి నుంచి నెల్లూరు వైపుగా తన పిల్లలతో ప్రయాణిస్తున్న కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఓ మహిళ అర్థరాత్రి తమ కారు పంక్చర్ కావడంతో, భయాందోళన చెందింది. వెంటనే తేరుకుని దిశా యాప్ ఎస్వోఎస్ కాల్ చేసింది. కేవలం 10 నిముషాలలో పోలీసులు వారి వద్దకు చేరుకొని సమస్యను పరిష్కరించారు చిన మర్రిపాడు పోలీసులు. ఆమె కారు టైర్ మార్పించి, సురక్షితంగా గమ్యం చేరేలా సహకరించారు

# 'యువశక్తి'.. ఓటు బ్యాంకుగా మారేనా...?

అమరావతి జనవరి 12 ఏపీలో అన్ని కీలక పార్టీలూ జపిస్తున్న ఏకైక మంత్రం యువశక్తి. దేశంలో యువ శక్తి పెరిగిందని.. దీనిని రాజకీయంగా వాడుకోవాలని.. ఒకవైపు టీడీపీ ప్రయత్నాలు చేస్తోంది. ఆది నుంచి కూడా చంద్రబాబు యువతకు పెద్దపీట వేస్తానని చెబుతున్నారు. అంతేకాదు.. పార్టీ పదవుల్లోనూ 33 శాతం వారికి కేటాయిస్తాననని చెప్పారు. అయితే.. దీనిని ఎంతవరకు ? అమలు చేశారనేది పక్కన పెడితే.. యువతకు మాత్రం పెద్దపీట వేస్తానని చెబుతున్నారు.ఇక ఇప్పుడు పవన్ కూడా ఇదే ఫార్ములాను ఎంచుకున్నారు. యువతకు ప్రాధాన్యం ఇస్తున్నట్టు తెలిపా రు.. ఈ క్రమంలోనే శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో యువశక్తి పేరిట భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. అయితే.. యువ శక్తికి కొదవలేని మాట వాస్తవమే అయినా.. సభలు సమావేశాలకు వారు వస్తున్నది కూడా నిజమే అయినా.. వారిని ఓటు బ్యాంకుగా మార్చడంలో ఈ పార్టీలు విఫలమవుతున్నాయి.ఉదాహరణకు గత ఎన్నికల్లో యువత పెద్దగా ఓటు వేయలేదు. గ్రామీణ ప్రాంతంలోనే ఎక్కువగా ఓట్లు పడ్డాయి. అది కూడా పెద్దలు వయోవృద్ధులు మాత్రమే ఓటు వేశారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు కూడా యువత అదే పంథాలో ఉంటుందని మేథావులు చెబుతున్నారు. యువశక్తి ఉన్నప్పటికీ.. రాజకీయాల వైపు మొగ్గు చూపుతున్న వారు చాలా తక్కువ. వారిలోనూ ఓటు వేస్తున్నవారు ఇంకా తక్కువగా ఉంది.ఈ నేపథ్యంలో యువ శక్తిని ఓటు బ్యాంకుగా మార్చుకునే ప్రయత్నాలు చేసే వరకు పార్టీలకు ప్రయోజనం ఉండదని అంటున్నారు. ఈ నేపథ్యంలో పార్టీలు యువతను ఓటు బ్యాంకుగా మార్చే ప్రయత్నాలు సాగాల్సిన అవసరం ఉందని ఆ దిశగా పవన్ వంటి వారు ప్రయత్నాలు చేయాలని సూచిస్తున్నారు. మరి ఏం చేస్తారో చూడాలి.

# టీటీడీ గదుల అద్దె పెంపు..వివరణ ఇచ్చిన టీటీడీ

తిరుమల, జనవరి 12 ఆంధ్రప్రదేశ్ లోని ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతిలోని వసతి గృహాల అద్దెలు భారీగా పెరిగాయి. తిరుమలలో అన్ని పాత వసతి గృహలను ఆధునీకరించాయి. గతంతో పోలిస్తే కొన్ని రకాల వసతి గృహల్లో అద్దెలను పెంచుతూ టీటీడీ నిర్ణయం తీసుకుంది. ఆధునికీకరణ చేసి.. వసతి గృహల్లో భక్తులకు కొన్ని సౌకర్యాలను కల్పించిన టీటీడీ అద్దె ధరలు భారీగా పెంచి.. భక్తులకు షాకిచ్చిన సంగతి తెలిసిందే.. అయితే ఇలా అద్దె గృహాల రెంట్ ని పెంచడంపై బీజేపీ, టీడీపీ నేతల సహా పలువురు అభ్యతరం చెబుతున్నారు. టీడీపీ అధ్యక్షులు చంద్రబాబు ఈ విషయంపై సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. తిరుమల శ్రీవారిని భక్తులకు దూరం చేయాలి అనుకుంటున్నారా? అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అసలు పదే పదే గదుల అద్దెలు ఎందుకు పెరుగుతున్నాయి? సామాన్యులకు శ్రీవారి దర్శనం ఎందుకు భారంగా మార్చుతున్నారని టీటీడీ అధికారుల తీరు సరికాదంటూ అభ్యంతరం వ్యక్తం చేశారు. అసలు అద్దెలు 1100 శాతం పెంచడం వెనుక మీ ఉద్దేశ్యం ఏంటి? కలియుగ వైకుంఠం విషయంలో ప్రభుత్వం అహంకారానికి పోవద్దంటూ వద్దని హితవు చెప్పారు. భక్తుల మనోభావాలు గుర్తించమని చంద్రబాబు సూచించారుఇక మరోవైపు ఏపీ బీజేపీ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి పిలుపు మేరకు ఏపీలో అన్ని కలెక్టర్ కార్యాలయం ముందు బీజేపీ నిరసన కార్యక్రమం చేపట్టింది. భారీ సంఖ్యలో బీజేపీ కార్యకర్తలు కలెక్టర్ ఆఫీసు వద్దకు చేరుకొని ఆందోళన నిర్వహించారు. హిందువులు, హిందు ఆలయాలు అంటే ఈ ప్రభుత్వానికి అలుసా అంటూ విష్ణు వర్ధన్ రెడ్డి సోషల్ మీడియా వేదికగా టీటీడీ అధికారులను ప్రశ్నించారు. తిరుమల, తిరుపతి దేవస్థానం వసతి గదుల అద్దె పెంపు నిర్ణయాన్ని నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాదు శ్రీశైలం దేవస్థానం ప్రసాదాల కోసం వాడే వస్తువుల సరఫరా కాంట్రాక్టులో అవినీతిపై విచారణ చేయాలని.. వెంటనే దేవాదాయ శాఖ జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు బీజేపీ నేతలు.మరోవైపు టీటీడీ గదుల అద్దె పెంపు చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో టీటీడీ సిబ్బంది వివరణ ఇచ్చింది. ధరల పెంపుతో టీటీడీపై వస్తున్న విమర్శలను ఖండించింది. వసతులకు అనుగుణంగానే గదుల అద్దె పెంచినట్టు టీటీడీ ప్రకటించింది. నారాయణగిరి గెస్ట్ హౌస్ లోని గదులను రూ.150 నుండి రూ.1700 పెంచిన టీటీడీ..స్పెషల్ టైప్ కాటేజీల్లో రూ.750 నుండి రూ.2200 పెంపుకు గల కారణాలను వివరించింది. ఈ గదుల్లో ఏర్పాటు చేసిన వసతులకు అనుగుణంగానే గదుల అద్దె పెంచినట్టు తెలిపింది. భక్తుల కోరిక మేరకే గదులను ఆధునీకరించి ఏసీ, నూతన ఫర్నిచర్, గీజర్లు ఏర్పాటు చేశామని తెలిపింది. ఇప్పటి వరకు 30 ఏళ్ల ముందు నిర్ణయించిన అద్దెనే వసూలు చేశామని పేర్కొంది. వసతి గదుల్లో ఏర్పాటు చేసిన వసతులను పరిగణలోకి తీసుకుని అందుకు తగిన విధంగానే గదుల అద్దెను పెంచమని.. భారీగా పెంచమని ప్రచారం చేయడం తగదని టీటీడీ హితవు పలికింది. అంతేకాదు రూ.50, రూ.100 గదుల ధరలను పెంచలేదని టీటీడీ సిబ్బంది పేర్కొంది.

# రోడ్డు లేదు చదువుకోవడానికి గుర్రాలే దిక్కు

అనకాపల్లి ప్రయాణ సౌకర్యం లేక ఇప్పటికీ చాలా గ్రామాలు ఇబ్బం ది పడుతున్నాయి. స్కూల్ లేదా హాస్పిటళ్లకు వెళ్లేందు కు రోడ్లు, బస్సులు లేక ఇబ్బందులు పడుతున్నారు. కనీస మౌలిక సదుపా యాలు లేక తీవ్ర అవస్థలు పడు తు న్నారు.ప్రజలకు అత్యవసరమైన సౌకర్యాలు కూడా గ్రామాల్లో ఉండటం లేదు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు ముగిసినా.. ఇప్పటికీ చాలా గ్రామాలకు కరెంట్ లేదా మౌలిక అవకాశాలు కూడా లేవు.తాజాగా స్కూల్కి వెళ్లేందుకు బస్సు సౌకర్యం,రోడ్లు లేకపోవడం తో గుర్రంపై విద్యార్థి లు స్కూల్ కి వెళుతున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఆ ఘటన ఏపీలోని అనకాపల్లి జిల్లా సబ్ ప్లాన్ ఏరియాలో జరిగిం ది.రావికమతం మండలం గిరిశిఖర గ్రామామైన నేరేడు బందకు చెందిన విద్యార్థులు గుర్రాలపై స్కూల్ కి వెళు తున్నారు. ఓ సామాజిక కార్యకర్త వీటిని వీడియో తీసి సోషల్ మీడియా లో పెట్టారు. దీంతో ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.ఈ గ్రామంలో ని 15 మంది విద్యా ర్థులు పక్క విలేజ్ లోని స్కూల్ కు వెళుతున్నారు. అయితే స్కూల్ కి వెళ్లడానికి సరైన రోడ్డు లేదు. అంతే కాకుండా ఎలాంటి ప్రయాణ సౌకర్యం అందుబాటులో లేదు.దీంతో విద్యార్థి లు రోజూ స్కూల్ కి వెళ్లడానికి గుర్రాలు ఆశ్రయిస్తున్నారు.ఒక్కో గుర్రంపై ముగ్గు రు లేదా నలుగురు విద్యార్థులు వెళు తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి గ్రామానికి రోడ్డు వేయా లని, బస్సు సౌకర్యం కల్పించాలని స్థానికులు డిమాండ్ చేస్తోన్నారు.తమ గ్రామా నికి ఎప్పటినుచో రోడ్డు లేద ని,ప్రభు త్వాలు పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు.ప్రభుత్వ అధికా రుల దృష్టికి తీసుకెళ్లి నా పట్టించుకోలే దని వాపోతున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రోడ్డు వేయాలని, బస్సు సౌకర్యం కల్పించాలని స్థానిక గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తోన్నారు.

# కమాన్ పూర్ పెద్ద చెరువుకు సాగు నీరు విడుదల....

కమాన్ పూర్ కమాన్ పూర్మండల కేంద్రంలోని పెద్ద చెరువుకు నీటి నిల్వ సామర్థ్యం తక్కువగా ఉండటం వల్ల పంట పొలాల సాగు కోసం నీరు అవసరం ఉన్న నేపథ్యంలో చెరువును నీటితో నింపేలా కృషి చేయాలని పెద్దపల్లి జిల్లా జడ్పీ చైర్మన్ వద్దకు కమాన్ పూర్ ,సిద్ది పల్లె సర్పంచులు నీలం సరిత శ్రీనివాస్ తాటికొండ శంకర్ మరియు రైతులు విన్నవించారు. ఈ క్రమంలో జడ్పీ చైర్మన్ పుట్ట మధు సంబంధిత శాఖ అధికారులకు ఫోన్ ద్వారా నీటి విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేశారు ఈ తరుణంలో ఎన్టిపిసి రిజర్వాయర్ నుండి గుండారం రిజర్వాయర్ కు నీటి విడుదల చేసే పైప్ లైన్ లో భాగంగా పేరేపల్లి వద్ద ఏర్పాటుచేసిన దమ్మొ కి నుండి కమాన్పూర్ పెద్ద చెరువుకు నీటు సరఫరా అయ్యేలా సంబంధిత అధికారులకు చర్యలు చేపట్టారు. పంట పొలాల సాగు కోసం రైతుల విన్నపం విన్న వెంటనే స్పందించి మీరు విడుదల చేసినందుకు రైతులు,నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పుట్ట మధుకు కృతజ్ఞతలు తెలిపారు.

# విశాఖ స్టీల్ కార్మికుల నిరసన

విశాఖపట్నం విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రభుత్వ రంగంలో కొనసాగాలని గడిచిన 700 రోజులుగా అనేక ధర్నా లు, నిరసనలు తెలియజేసినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కనీసం చలనం లేకపోవడం బాధాకరం అని ఉక్కు యువ కార్మికులు తెలిపారు. ఈ నెల 30 తేదీన స్టీల్ ప్లాంట్ కృష్ణ గ్రౌండ్లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు. వివిధ రాజకీయ పార్టీ నాయకులు కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలను కలిసి తమకు మద్దతుగా వుండాలని అన్నారు.

# పల్లె బాటలో పట్నం జనం!

విజయవాడ, జనవరి 12 వారంరోజులపాటు సంక్రాంతి సెలవులు రావడంతో పిల్లలు వారి తల్లిదండ్రులతో పట్టణాల నుంచి పల్లెలకు చేరుకుంటున్నారు. దీంతో జాతీయ రహదారులు రద్దీగా మారా?యి. నగరాలు, పట్టణాలు వెలవెలబోనుండగా.. పల్లెటూళ్లు కళకళలాడనున్నాయి. ఏపీలో జనవరి 12 నుంచి జనవరి 18 వరకు సెలవులు కొనసాగనున్నాయి. పాఠశాలలు తిరిగి జనవరి 19న పున:ప్రారంభం కానున్నాయి.ఇక జూనియర్ కళాశాలకు కూడా జనవరి 12 నుంచే సెలవులు ప్రారంభంకానున్నాయి. జనవరి 17 వరకు సెలవులు ఉంటాయి. జనవరి 18న కాలేజీలు పున:ప్రారంభం కానున్నాయి. సంక్రాంతి సెలవుల్లో తరగతులు నిర్వహించడానికి వీల్లేదని, తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ఇంటర్ బోర్డు సెక్రటరీ శేషగిరిబాబు హెచ్చరించారు.మొదట జనవరి 11 నుంచి 16 వరకు సంక్రాంతి సెలవులు ఇవ్వాలని భావించినప్పటికీ.. ఉపాధ్యాయ సంఘాల నుంచి దీనిపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. సంక్రాంతి సెలవులు కేవలం ఆరు రోజులు మాత్రమే ఇచ్చారని, ఇవి సరిపోవని, ముఖ్యంగా 16న కనుమ పండుగ తర్వాత రోజునే స్కూళ్లకు, కాలేజీలకు రావాలంటే సొంత గ్రామాకు వెళ్లిన విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఎంతో ఇబ్బంది అవుతుందని తెలిపాయి. కనీసం 18వ తేదీ వరకు సెలవులు పొడిగించాలని ఏపీ ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వాన్ని కోరాయి.

# బాధితుల భరోసా వారికి అండాదండా

## బద్వేల్ ఆర్డీఓ ఆకుల వెంకటరమణ



బద్వేలు బాధితులకు భరోసా వారికి అన్ని విధాల అండగా బద్వేల్ ఆర్డిఓ ఆకుల వెంకటరమణ నిలిచారు బాధితులకు ఏ చిన్నపాటి కష్టం వచ్చినా భూ సమస్యలు వచ్చిన తక్షణమే వారు ఆర్ డి ఓ ను కలిసి సమస్యను చెప్పుకుంటున్నారు సమస్య పరిష్కార దిశగా ఆర్ డి ఓ చేస్తున్నారు దీంతో బాధితుల సమస్యలు వీలైనంత త్వరగా పరిష్కారం అవుతున్నాయి బాధితుల పక్షాన ఆర్ డి ఓ ఉండడం ఎంతో సంతోషించా తగ్గ విషయం గతములో ఎప్పుడూ కూడా ఇలా జరిగి ఉండేది కాదు బద్వేలు రెవెన్యూ డివిజన్ పరిధిలో 12 మండలాలు ఉన్నాయి బద్వేల్ నియోజకవర్గంలో 7 మండలాలు మైదుకూరు నియోజకవర్గంలో నాలుగు మండలాలు తో పాటు కాజీపేట మండలం కూడా ఉంది ఈ 12 మండలాల్లో భూముల సమస్యలు భూముల ఆక్రమణ ఎక్కువ శాతం ఉన్నాయి ముఖ్యంగా బద్వేల్ నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ప్రభుత్వ భూములు వేల ఎకరాల్లో ఉన్నాయి చాలా కాలంగా భూముల ఆక్రమణ లో ప్రభుత్వ భూముల కబ్జాలు నకిలీ ఇంటి పట్టాలు రెవెన్యూ సంబంధించిన పలు అంశాలు నకిలీ లాగా తయారవుతూ అధికారులకే సవాలు విసురుతున్నాయి నకిలీల బారిన ఎంతోమంది బాధితులు పడ్డారు వారిని ఎదుర్కోలేక పోలీస్ స్టేషన్లు రెవెన్యూ కార్యాలయాలు బాధితులు తిరిగి తిరిగి గతంలో విసుగుచెంది పోయారు ఆర్డీవో దృష్టికి సమస్య తీసుకు వస్తాను అంటే రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఆరు నెలల క్రితం వరకు రాజంపేటలో ఉండేది బద్వేల్ నియోజకవర్గంలోని 7 మండలాలు మైదుకూరు నియోజకవర్గం లోని బ్రహ్మంగారి మఠం మండలం రాజంపేట రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉండేది బద్వేలు నియోజకవర్గ ప్రజలు రాజంపేట కు వెళ్లాలంటే దాదాపు రెండు వందల కిలోమీటర్లు ప్రయాణం చేయవలసి వచ్చేది ప్రజలకు గత కొన్ని దశాబ్దాలుగా ఇలాంటి పరిస్థితులు ఉండేవి బద్వేల్ లో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని దాదాపు 40 సంవత్సరాలుగా రాజకీయాలకు అతీతంగా నాయకులు ప్రజాసంఘాల నాయకులు వివిధ పార్టీల కార్యకర్తలు పోరాటాలు చేశారు అయినా మొదట్లో తగిన ఫలితం రాలేదు ఇక బద్వేల్ కు రెవెన్యూ డివిజన్ రాదని నాయకులు కార్యకర్తలు ప్రజాసంఘాలు నిర్ణయించుకున్న సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి ఈ సమస్య రావడం జరిగింది ఆయన వెంటనే బద్వేల్ కు రెవిన్యూ డివిజన్ మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు ఈ ఏడాది మార్చి 3వ తేదీ బద్వేలుకు రెవిన్యూ డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేయడం మొదటి ఆర్డివోగా ఆకుల వెంకటరమణ బాధ్యతలు స్వీకరించడం చక చక జరిగిపోయాయి ఆర్ డి ఓ ఆకుల వెంకటరమణ ను మొదట్లో అందరూ ఒక ప్రభుత్వ అధికారి గానే భావించారు కానీ ఆయన రామబాణం లాంటి వ్యక్తి అని ప్రజలు గుర్తించే సరికి వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి రామబాణానికి తిరిగి ఉండదు అనే నిష్ఠసత్యం అందరికి తెలిసిన విషయమే ముఖ్యంగా బద్వేలు గోపవరం పోరుమామిళ్ల బి.కోడూరు కలసపాడు అట్లూరు కాశీనాయన మండలాల్లో భూముల కబ్జాలకు భూములు ఆక్రమణకు నకిలీ పట్టాలకు కొదవలేదు బద్వేలు పోరుమామిళ్ల కేంద్రంగా చేసుకొని నకిలీ ఇంటి పట్టాల తయారీ గ్యాంగ్ చెలరేగిపోయింది ఇది కూడా అందరికీ తెలిసిన బహిరంగ రహస్యమేఈ గ్యాంగుల బారిన పడి ఎంతోమంది బాధితులుగా మారారు మరి కొంతమంది ఆర్థికంగా మానసికంగా నష్టపోయారు వారిని ఎదుర్కొనే ధైర్యం లేక కొన్ని కోట్ల రూపాయలు నష్టపోయి ఆత్మహత్యలు చేసుకున్న వారు ఎంతో మంది ఉన్నారు వీరి విషయంలో సంబంధిత అధికారులు కూడా అంటి అంటున్నట్లు ఉండేవారు ముఖ్యంగా గత మూడు సంవత్సరాల కాలంలో నకిలీ ఇంటి పట్టాల గ్యాంగులు కబ్జాదారులు మరింతగా రెచ్చిపోయి పేదవారిపై తమ ప్రతాపాన్ని చూపించారు వారి కారణంగా ఎంతోమంది బాధితులు కట్టుబట్టలతో ఉండిపోవాల్సివచ్చింది ప్రభుత్వ భూములు కబ్జాలు భూముల ఆక్రమణలు నకిలీ పట్టాలు, చెనరేగిపోతున్న సమయంలో ఆర్డిఓ గా ఆకుల వెంకటరమణ బాధ్యతలు స్వీకరించడం జరిగింది ఆయన బాధ్యతలు



స్వీకరించిన వెంటనే నకిలీ ఇంటి పట్టాలు భూముల కబ్జాలపై పూర్తిగా దృష్టిపెట్టారు బద్వేలు కేంద్రంగా నడుస్తున్న నకిలీ పట్టాల గ్యాంగ్ పై ఉక్కు పిడికిలి బిగించారు వందల సంఖ్యలో నకిలీ పత్రాలు స్వాధీనం చేసుకొని 26 మంది పై కేసులు నమోదు చేయించారు వీరిలో కొంతమంది రెవెన్యూ ఉద్యోగులు ప్రజాప్రతినిధులు ప్రైవేట్ వ్యక్తులు ఉన్నారు ఇందులో 11 మందిని పోలీసులు విడతల వారీగా అరెస్ట్ చేశారు దీంతో బాధితులు కొంత ఊపిరి పీల్చుకున్నారు గతంలో ఏ అధికారి కూడా ఇంతటి సాహసం చేయలేదని చెప్పాలి ఆర్డీవో వెంకటరమణ ఇప్పటికీ తన ఉక్కు పిడికిలి బిగించే ఉన్నారు ఇలాంటి వారి విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తి ఉండబోదని ఆయన పదేపదే చెబుతున్నారు చట్ట ప్రకారమే తాను ఇదంతా చేస్తున్నట్లు ఆర్ డి ఓ చెబుతున్నారు

## తొమ్మిదో వార్డ్ కాలనీలో డ్రైనేజీలో తొలగిన చెత్త



కౌతాళం : తొమ్మిదో వాడు కాలనీలో బిఎసెనెల్ టవర్ దగ్గర డ్రైనేజీ లో చెత్త పెరుకొని పోవడంతో కాలనీవాసులకు కంపు కొడుతున్న వాసన రావడం తో సర్పంచ్ పాల్ దినకర్ దృష్టికి తీసుకోని వెళ్లడం తో గురువారం పంచాయతీ కార్మికులు డ్రైనేజీ కాలువలు చెత్తను తొలగించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు ఎల్లవేళ ముందుంటామని తెలిపారు. తొమ్మిదవ కాలనీ ఈరన్న సార్ సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లగా సర్పంచ్ స్పందించి గురువారం పంచయతి కార్మికులకు డ్రైనేజ్ కాలువలు చెత్తను తొలగించి అంటువ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్ చెల్లరు.కాలనీల్లో ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకుని రావాలని సర్పంచ్ పేర్కొన్నారు. దగ్గరుండి పనులను చేయించారు. డ్రైనేజ్ కాలువలలో చెత్త తొలగడంతో కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజల బాగుకోసమే సంక్షేమ పథకాలు..

### --శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఎమ్మెల్యే

నంద్యాల.:- 75వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డు కౌన్సిలర్ షహనాజ్ వార్డు ఇన్చార్జి రహంతుల్లా ఆధ్వర్యంలో గురువారం ఉదయం ఏడు గంటల నుండే ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి కి ప్రతి ఇంటా ఘన స్వాగతం.. ఆత్మీయ ఆదరణ.. ఆప్యాయతతో కూడిన పలకరింపులతో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం గురువారం వేడుకగా కొనసాగింది. సంక్షేమ, అభివృద్ధి పథకాలను పారదర్శకంగా సంతృ స్థాయిలో తమ గడప వద్దకే చేరవేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజానీకం నిండు మనసుతో ఆశీర్వదిస్తోందన్నారు . పింఛన్ల నుంచి ఫీజుల దాకా.. ఇళ్ల పట్టాల నుంచి అమ్మ ఒడి వరకు మూడేళ్లలోనే 95 శాతం హామీలను నెరవేర్చి ప్రజల చెంతకు చేరుకోవడంపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది. వైయస్ అర్ సీ పీ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## తొలగించిన విజయ పాల డైరీ కార్మికులను విధుల్లోకి చేర్చుకోవాలి - - సిఐటియు నాయకుల డిమాండ్

నంద్యాల :-అక్రమంగా తొలగించిన విజయ పాల డైరీ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని గురువారం స్థానిక నూనె పల్లె కోవెలకుంట్ల జంక్షన్ నందు సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. . ఈ నిరసన కార్యక్రమానికి సిఐటియు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శులు వెన్న బాల వెంకట్ డి. లక్ష్మణ్ పి. వెంకట లింగం లు పాల్గొన్నారు వారు మాట్లాడుతూ విజయ పాల డైరీ కార్మికులను వెంటనే విధులకు తీసుకోవాలన్నారు. యూనియన్ పెట్టుకున్నారనేపంతో 20 సంవత్సరాల నుంచి పనిచేస్తున్న కార్మికులను విధుల్లోకి తీసుకోకుండా విజయ పాల డైరీ యాజమాన్యం మొండివైఖరి నశించాలని గత నాలుగు నెలలుగా అనేక రూపాల్లో ఆందోళన చేస్తున్న అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం చాలా దుర్మార్గమైన చర్య అని విమర్శించారు , లేబర్ అధికారులు ఎవరికోసం పనిచేయడానికి ఉన్నారో అర్థం కావడం లేదన్నారు , ఇప్పటికీ అనేకమార్లు జిల్లా కలెక్టర్, లేబర్ అధికారుల దృష్టికి తీసుకుపోయిన అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని అన్నారు , విజయ పాల డైరీ కార్మికులను ఎందుకు వీధిలోకి తీసుకోవడం లేదో విజయ పాల డైరీ యాజమాన్యానికి లేబర్ అధికారులు, ఎందుకు ఊడిగం చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. గత నాలుగు నెలల నుండి కార్మికులు తినడానికి తిండి లేక అప్పులు చేసుకొని వారి బ్రతుకులు రోడ్లపాలైన ఈ అధికారులు కనికరించరా? ఆ కార్మికులు ఆత్మహత్యలు చేసుకోవాల్సిందేనా?, యూనియన్ పెట్టుకున్నారని కార్మికులను తొలగించడం విజయ పాల డైరీ చైర్మన్ కు తగదని చైర్మన్ కు అడుగులకు మడుగులు ఒత్తుతున్న అధికారులు వైఖరి నశించాలని అకారణంగా తొలగించిన కార్మికులను వెంటనే విధులకు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జైలాన్. విజయ పాల డైరీ కార్మికులు సుబ్బయ్య . ప్రసాదు. శేఖర్. ఏసు తోపాటు హమాలీలు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నంద్యాల లో 15 వతేదిన రథోత్సవం. 16 వతేదిన తెప్పోత్సవం

### --కోదండరామాలయం భగవత్ సేవ సమాజ్ కమిటీ సభ్యులు.


నంద్యాల ఉదయం న్యూస్ :- నంద్యాల కోదండరామాలయం లో గురువారం నాడు శ్రీ భగవత్ సేవ సమాజ్ కమిటీ సభ్యులు విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో కమిటీ సభ్యులు మాట్లాడుతూ. కలియుగ ప్రత్యక్ష దైవం. భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారం శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి లోక కల్యాణార్థం 15-1-2023 వతేది ఆదివారం ఉదయం 8 గంటల నుంచి శ్రీదేవి భూదేవి శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల రథోత్సవం కోదండరామాలయం ప్రాంగణం నుండి శ్రీనివాస్ సెంటర్. కల్పనా సెంటర్. గాంది చౌక్ వరకు రథోత్సవం ఉంటుందని తెలిపారు - మళ్లీ అదే దారిలో తిరిగి ఆలయ ప్రాంగణంనకు చేరుకుంటుందని తెలిపారు కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు . 16 - 1-2023. సోమవారం సాయంత్రం చిన్న చెరువు యందు శ్రీ దేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వార్ల తెప్పోత్సవం ఉంటుందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భగవత్ సేవ సమాజ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# రెండు సినిమాలు..డబుల్ ఆనందం :శృతిహాసన్



ఓవైపు బాలకృష్ణతో 'వీరసింహారెడ్డి'.. మరోవైపు చిరంజీవితో 'వాల్తేరు వీరయ్య' చిత్రాల్లో నటించింది శ్రుతిహాసన్. ఇవి రెండూ సంక్రాంతి కానుకగా ఈనెల 12, 13 తేదీల్లో విడుదల అవుతున్నాయి. ఈ సందర్భంగా శ్రుతిహాసన్ ఆనందం వ్యక్తంచేసింది. తాను నటించిన రెండు సినిమాలు ఒకేసారి రిలీజ్ కావడం ఇది రెండోసారి. అదికూడా చిరంజీవి, బాలకృష్ణ లాంటి బిగ్ స్టార్స్ సినిమాలు కావడంతో ఆనందంగా ఉంది. చాలా అదృష్టంగా ఫీలవుతున్నా. ఏ సినిమాలో నా క్యారెక్టర్ బాగుంది అని పోలికలు పెట్టుకునే అవకాశం లేదు. ఎందుకంటే రెండూ వేర్వేరు కథలు, వేర్వేరు పాత్రలు. 'వీరసింహారెడ్డి'లో నా పాత్ర ఫన్ ఫుల్‌గా ఉంటుంది. 'వాల్తేరు వీరయ్య'లో కంప్లీట్ డిఫరెంట్. రెండు పాత్రలు చాలెంజింగ్‌గా ఉన్నవే. 'వాల్తేరు వీరయ్య'లో నా పాత్రని దర్శకుడు బాబీ చాలా చక్కగా డిజైన్ చేశారు. చిరంజీవి గారితో ఓ ఫైట్ ఉంది. రామ్ లక్ష్మణ్ మాస్టర్స్ చాలా మంచి కాన్సెప్ట్‌తో దాన్ని తీశారు. నాక్కూడా యాక్షన్ అంటే చాలా ఇష్టం. అ్గ÷ట్ గురించి ఇప్పుడే చెప్పేస్తే ప్రేక్షకులకు థ్రిల్ పోతుంది. ఇక 'వీరసింహారెడ్డి'లో కామెడీ చేశా. చిరంజీవి, బాలకృష్ణ గార్లతో డ్యాన్స్ చేయడం నైస్ ఎక్స్‌పీరియన్స్. వారిద్దరూ చాలా మంచి డ్యాన్సర్లు. 'సుగుణ సుందరి' పాట వైడ్‌గా రీచ్ అయ్యింది. 'శ్రీదేవి చిరంజీవి' పాట కూడా అద్భుతంగా వచ్చింది. ఇద్దరితోనూ పని చేయడం గొప్ప అనుభవం. బాలకృష్ణ గారు పాజిటివ్ ఎనర్జీతో ఉంటారు. దేవుడ్ని బలంగా నమ్ముతారు. చిరంజీవి గారు చాలా ప్రశాంతంగా, సున్నితంగా ఉంటారు. వారిద్దరి నుండి చాలా మంచి విషయాలు నేర్చుకున్నా. ఇక ఇవి రెండూ ప్రత్యేకమైన సినిమాలు. కథలు, పాత్రలు, ట్రీట్ మెంట్ డిఫరెంట్‌గా ఉంటాయి. రెండు సినిమాలకి డిఫరెంట్ ప్లస్ పాయింట్స్ ఉన్నాయి. తెరపై కూడా ప్రేక్షకులు ఆ ఎనర్జీని ఎంజాయ్ చేస్తారు. ఈ రెండింట్లో నేను నటిస్తున్నప్పుడు నాన్న చాలా హ్యాపీగా ఫీలయ్యారని చెప్పుకొచ్చింది.




# టైటానిక్ రీ రిలీజ్‌కు సన్నాహాలు

సినిమాలు చూసే ప్రతి ఒక్కరు టైటానిక్ సినిమా చూసి ఉంటారు. 1997 లో జేమ్స్ కామెరాన్ డైరెక్ట్ చేసిన టైటానిక్ అప్పట్లో సంచలన విజయం అందుకుంది. ఓ అద్భుతమైన ప్రేమ కావ్యంగా టైటానిక్ తెలుగు రెండు రాష్ట్రాల్లో కూడా అద్భుతమైన వసూళ్లను రాబట్టింది.ఓ హాలీవుడ్ సినిమా టాలీవుడ్ పై ప్రభావం చూపించింది అంటే అది టైటానిక్ సినిమానే అని చెప్పొచ్చు. ఆ సినిమా రిలీజ్ అయిన టైం లో స్ట్రెయిట్ తెలుగు సినిమాలకు పోటీగా టైటానిక్ ఆడిందంటే ఆ సినిమా ఎంత ఇంప్యాక్ట్ క్రియేట్ చేసిందో తెలిసిందే. టైటానిక్ సినిమాతోనే లియోనార్డో డికాప్రియో కేట్ విన్ స్లెట్ లకు భారీ క్రేజ్ ఏర్పడింది. ఆ తర్వాత వారిద్దరు వరుస హాలీవుడ్ సినిమాలతో అదరగొట్టారు. ముఖ్యంగా టైటానిక్ సినిమాలో కేట్ అందాల గురించి ఎంత చెప్పినా తక్కువే. ఒక సీన్ లో ఆమె ఒంటి మీద నూలుపోగు లేకుండా నటించడం అప్పట్లో ఒక సెన్సేషన్ గా మారింది. ఎన్నో అరుదైన రికార్డులు సాధించిన టైటానిక్ సినిమా మళ్లీ ప్రేక్షకులను అలరించడానికి వస్తుంది. అవును టైటానిక్ 4ఐ ప్రింట్ రీ రిలీజ్ చేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా టైటానిక్ రీ రిలీజ్ ఉండబోతుందని తెలుస్తుంది. అయితే మన హీరోల సినిమాల్లో ఒకటి రెండు రోజులు కాకుండా టైటానిక్ ను మళ్లీ సరికొత్త హంగులతో రీ రిలీజ్ చేస్తున్నారు. ఫిబ్రవర్ 10న టైటానిక్ 4ఐ వర్షన్ 3డిలో అందుబాటులో ఉంటుంది. ఈ సినిమా 3డి వెర్షన్ ప్రేక్షకులను మరింత ఎంట్టంల్గ÷న్ చేస్తుందని అంటున్నారు. జేమ్స్ కామెరాన్ అద్భుత సృష్టి టైటానిక్.. రీసెంట్



గా అవతార్ 2 తో మరోసారి తన సత్తా చాటిన జేమ్స్ కామెరాన్ టైటానిక్ రీ రిలీజ్ తో మళ్లీ వార్తల్లో ఉండనున్నారు. టైటానిక్ సినిమా రీ రిలీజ్ అనగానే ఆ సినిమా చూసిన అప్పటి యూత్ ఆడియన్స్ కూడా మళ్లీ ఆ సినిమాను థియేటర్ లో చూడాలని ఉత్సాహ పడుతున్నారు. ఓ విధంగా చెప్పాలంటే టైటానిక్ రీ రిలీజ్ కు ఇది పర్ఫెక్ట్ టైం అని చెప్పొచ్చు. వరల్డ్ వైడ్ సినీ లవర్స్ అందరికి మరోసారి టైటానిక్ సినిమా అలరించనుంది.

# కింగ్ కోహ్లి సెంచరీ కొడితే టీమిండియా గెలవాల్సిందే.. అదీ లెక్క..!



3 మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భాగంగా జనవరి 10న శ్రీలంకతో జరిగిన తొలి వన్డేలో శతకం బాదిన విరాట్ కోహ్లి (87 బంతుల్లో 113; 12 ఫోర్లు, సిక్స్).. ఈ సెంచరీతో పలు రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. వన్డేల్లో 45వ శతకాన్ని, ఓవరాల్‌గా 73వ అంతర్జాతీయ సెంచరీని బాదిన కోహ్లి.. శ్రీలంకపై తన 9వ శతకాన్ని నమోదు చేసి క్రికెట్ గాడ్ సచిన్ రికార్డును (శ్రీలంకపై 8 శతకాలు) బద్దలుకొట్టాడు. ఈ క్రమంలో శ్రీలంక, వెస్టిండీస్, ఆస్ట్రేలియాలపై 9 సెంచరీలు సాధించిన ఏకైక ఆటగాడిగానూ రికార్డుల్లోకెక్కాడు. ఈ రికార్డులతో పాటు కోహ్లి మరో ప్రపంచ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు.వన్డేల్లో కింగ్ సెంచరీ చేసిన 37 సందర్భాల్లో (ఓవరాల్‌గా 45 సెంచరీలు) టీమిండియా విజయం సాధించింది. ఈ ఫార్మాట్ చరిత్రలో ఇది ప్రపంచ రికార్డుగా నమోదైంది. గతంలో క్రికెట్ దిగ్గజం సచిన్ సెంచరీ చేసిన 35 సందర్భాల్లో (ఓవరాల్‌గా 49 సెంచరీలు) టీమిండియా విజయం సాధించింది. ఈ గణాంకాలను బట్టి చూస్తే, కోహ్లి సెంచరీ కొడితే టీమిండియా గెలుపు డిసైడ్ అయిపోతుందన్నది సుస్పష్టం అవుతుంది.ఇదిలా ఉంటే, శ్రీలంకతో జరిగిన తొలి వన్డేలో టీమిండియా 67 పరుగుల తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్.. నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 373 పరుగులు చేసింది. కోహ్లి సెంచరీతో, రోహిత్ శర్మ (83), శుభ్‌మన్ గిల్ (70) అర్ధసెంచరీలతో రాణించారు. ఛేదనలో నిస్సంక (72) అర్ధసెంచరీతో, షనక (108 నాటౌట్) సెంచరీతో పోరాడినప్పటికీ శ్రీలంక గెలవలేకపోయింది. ఇరు జట్ల మధ్య రెండో వన్డే కోల్‌కతాలో ఇవాళ (జనవరి 12) జరుగనుంది.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190